KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :83 | శుక్రవారం , 21 ఫిబ్రవరి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

# ప్రజల సొమ్ముతో అధికారుల జల్సా

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసీ) అధికారుల తీరుపై ఎప్పుడూ ఏదో ఒక వివాదం చర్చనీయాంశంగా మారుతూనే ఉంటుంది. తాజాగా, జిహెచ్ఎంసీకి చెందిన వాహనాల వినియోగం, వాటికి సంబంధించి డీజిల్ ఖర్చులపై సంచలన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వ వాహనాలను అధికారిక ఉపయోగానికి మాత్రమే వినియోగించాలని నిబంధనలు ఉన్నా, జిహెచ్ఎంసీ అధికారులు వాటిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం విస్తృతంగా ఉపయోగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

శ్రీధర్ యాలాల
- సీనియర్ జర్నలిస్ట్, పొలిటికల్ అనాలిస్ట్



**అధికారుల లగ్జరీ జీవనం**

జిహెచ్ఎంసీకి చెందిన ఉన్నతాధికారులు, మేయర్, డిప్యూటీ మేయర్ వంటి ప్రజాప్రతినిధులకు అధికారికంగా వాహనాలు, వాహనాల నిర్వహణ కోసం డీజిల్ కేటాయిస్తారు. అయితే, ఈ వాహనాలను నిజమైన అవసరాలకు మాత్రమే కాకుండా, లగ్జరీ ప్రయాణాలకు కూడా ఉపయోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారి పదవి వచ్చినప్పుడు, వారు ఖరీదైన వాహనాలు, ఏసీ క్యాబిన్లు, విలాసవంతమైన ఫోన్లు కోరుకుంటున్నారని, ఈ ఖర్చును జిహెచ్ఎంసీ నిధులతో భరించారని సమాచారం.

ప్రతి నెల జిహెచ్ఎంసీ పరిపాలనా ఖర్చులో డీజిల్ ఖర్చు మాత్రమే కోట్ల రూపాయలు దాటుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి

3లో

# ఢిల్లీలో రేవంత్ దీక్ష ?



3లో

సిఎం రేవంత్ రెడ్డి చాలా పెద్ద ప్లానే వేశాడు. మార్చి రెండోవారంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్దత కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఒక్కరోజు దీక్షచేయాలని ప్లాన్ చేస్తున్నట్లు పార్టీవర్గాల సమాచారం. ఈ దీక్షలతో తనతో పాటు మిత్రపక్షాలు, ప్రతిపక్షాలకు చెందిన ప్రజాప్రతినిధులను కూడా తీసుకెళ్ళాలని ఆలోచిస్తున్నాడు. ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్నీ రాజకీయపార్టీలను ఢిల్లీకి తీసుకెళ్ళి నరేంద్రమోడి ప్రభుత్వం మీద ఒత్తిడిపెడితే కాని చట్టబద్దంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధ్యంకాదని రేవంత్ అనుకున్నాడు. ఇందుకోసమే ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలను కూడా ఏర్పాటుచేయబోతున్నాడు.

## కేసీఆర్‌కు టీపీసీసీ చీఫ్ సెటైర్లు..

### పగటి కలలు కాదు



2 లో

బీఆర్ఎస్‌పనైపోయిందన్నారు తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్. మాజీ సీఎం కేసీఆర్ పగటి కలలు కనడం అలవాటుగా మారిందన్నారు. ఆయన పర్మినెంట్‌గా రెస్ట్ తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదన్నారు. కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు మళ్ళీ ఆదరించాలని తాము అనుకోవడం లేదన్నారు.నిజామాబాద్‌లో మీడియాతో మాట్లాడారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ఫామ్ హౌస్‌లో పడుకునే కేసీఆర్‌కు- అభివృద్ధిని పరుగులు పెట్టించే రేవంత్‌కు పోలికా? అంటూ సెటైర్లు వేశారు.

## కుంభమేళాలో కలుషితమైన నీరు..

### ఎన్జీటీ తీవ్ర ఆందోళన



3లో

మహా కుంభమేళా సందర్భంగా కోట్లాదిమంది భక్తులు పుణ్యస్నానాలు చేస్తున్న త్రివేణి సంగమ ప్రాంతంలో నీటి నాణ్యత దారుణంగా పడిపోయింది. మొరుగుతో నీరు కలుషితం అయిపోయింది. ఇక్కడే నీటి కాలుష్యం ప్రాథమిక ప్రమాణాల స్థాయి మించిపోయి స్నానానికి అనుకూలం కాని విధంగా మారిపోయింది. నీటిలో ఫేకల్ కోలీఫామ్ బ్యాక్టీరియా స్థాయిని మించి పెరిగిపోయింది. తాము పరీక్షించిన అన్ని ప్రాంతాల్లోనూ ఆ బాక్టీరియా ఉండాల్సిన దానికన్నా ఎక్కువ ఉందని ఈ నెల మూడున నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) కు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) ఒక నివేదిక ద్వారా తెలియజేసింది.

# ఫారెన్ టూర్ కు కేసీఆర్..?

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి వెళ్లారు. సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం గురువారం ఉదయం ఏఐజీకి వెళ్లారు. ఆసుపత్రికి ఆయన సతీమణితో కలిసి వెళ్లారు. అమెరికా వెళ్లాలనే యోచనలో ఉన్న కేసీఆర్.. ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు ఏఐజీ హాస్పటల్ కు వెళ్లారు. అదే విధంగా పాస్ పోర్టు రెన్యువల్ చేయించుకునేందుకు బుధవారం సికింద్రాబాద్ రీజినల్ పాస్ పోర్టు ఆఫీస్ కు వెళ్లారు. మనుమరాలు అలేఖ్యకు అమెరికాలో సీటు రావడంతో ఆయన అమెరికా వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని ప్రచారం సాగుతోంది. ఇందులో భాగంగానే తన పాస్ పోర్టు రెన్యూవల్ చేయించుకున్నారని, డిప్లమాట్ పాస్ పోర్టును సాధారణ స్థితికి మార్చుకున్నారనే టాక్ ఉంది. అయితే మొన్నటి వరకు అమెరికాలో చదువుకున్న కేటీఆర్ కొడుకు హిమాన్షు ప్రస్తుతం సింగపూర్ విద్యాభ్యాసం చేస్తున్నారు. తాత మీద బెంగతో పదే పదే ఇండియా వస్తుండటంతో అమెరికా నుంచి సింగపూర్ కు షిఫ్ట్ చేయించారని తెలుస్తోంది. ఈ క్రమంలో మనుమడి వద్ద కొంత కాలం గడిపేందుకు సింగపూర్ కు వెళ్తారని అంటున్నారు. ఏది ఏమైనా కేసీఆర్ ఫారిన్ టూర్ పక్కా అనే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో జోరుగా



సాగుతోంది. కేసీఆర్ పాస్ పోర్టు రెన్యూవల్ కొత్త చర్చకు తెర తీసింది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇక్కడి పార్టీ బాధ్యతలను మరికొంత కాలం కేటీఆరే చూసుకునే అవకాశం ఉంది.

## జగన్‌తో స్నేహంగా ఉంటూ..

### ఏపీ జలదోపిడీకి సహకరించారు

**: మంత్రి ఉత్తమ్**

ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి భారాస ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసది అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించామన్నారు.



2 లో

## హత్యా రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకే అలవాటు


**- మాజీ ఎమ్మెల్యే గండ్రావెంకటరమణా రెడ్డి**



2 లో

హత్యా రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకే అలవాటు.. బీఆర్ఎస్ పార్టీ హత్యా రాజకీయాలను ప్రోత్సహించదు అని మాజీ ఎమ్మెల్యే గండ్రా వెంకటరమణారెడ్డి స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో గండ్రా వెంకటరమణారెడ్డి మీడియాతో మాట్లాడారు. భూపాలపల్లిలో రాజలింగ మూర్తి హత్యను బీఆర్ఎస్ మాజీ శాసన సభ్యుడిగా తీవ్రంగా ఖండిస్తున్నాం. హత్య తర్వాత కాంగ్రెస్ పార్టీ వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతోంది.

## కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



2 లో

## హిమాలయాలకు వెళ్తున్నారా పవన్


**అంటూ అడిగిన ప్రధాని మోడీ**



2 లో

## నేటిమాట

ఆవేశాన్ని తగ్గించుకుని, ఊహాలోకంలో విహరించటం మానుకున్న వ్యక్తి తప్పనిసరిగా విజయాన్ని సాధించగలుగుతాడు.



- జెరెమైకోలియర్

# రాజలింగం హత్యపై

### మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



2 లో

మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుపై హైకోర్టులో కేసు వేసిన భూపాలపల్లికి చెందిన రాజలింగ మూర్తి (రాజలింగం) దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. గతరాత్రి గుర్తు తెలియని దుండుగలు కత్తులతో పొడిచి, గొడ్డళ్లతో నరికి కిరాతకంగా హత్య చేశారు. తాజాగా రాజలింగం హత్య పొలిటికల్ టర్న్ తీసుకుంది. అతడి హత్యపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాజలింగం హత్య కేసు వెనుక మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులతో పాటు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి హస్తం ఉందని ఆరోపించారు.

## సుప్రీం తీర్పు వల్లే ఎస్సీ వర్గీకరణకు బాటలు..

### రేవంత్, మోదీ చేసిందేమీ లేదు : ఎమ్మెల్సీ కవిత



2 లో

సుప్రీంకోర్టు తీర్పు వల్లే ఎస్సీ వర్గీకరణకు బాటలు పడ్డాయని, ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో దళిత బంధు సాధన సమితి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.

## కరీంనగర్ డెయిరీ సీజ్..

### రహదారిపై పాడి రైతుల ధర్నా

2 లో

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



# కుంభమేళాలో కలుషితమైన నీరు..

## ఎన్జీటీ తీవ్ర ఆందోళన

**మొదటి పేజీ తరువాయి**

మహా కుంభమేళా సందర్భంగా కోట్లాదిమంది భక్తులు పుణ్యస్నానాలు చేస్తున్న త్రివేణి సంగమ ప్రాంతంలో నీటి నాణ్యత దారుణంగా పడిపోయింది. మొరుగుతో నీరు కలుషితం అయిపోయింది. ఇక్కడే నీటి కాలుష్యం ప్రాథమిక ప్రమాణాల స్థాయి మించిపోయి స్నానానికి అనుకూలం కాని విధంగా మారిపోయింది. నీటిలో ఫేకల్ కొలీఫామ్ బ్యాక్టీరియా స్థాయిని మించి పెరిగిపోయింది. తాము పరీక్షించిన అన్ని ప్రాంతాల్లోనూ ఆ బాక్టీరియా ఉండాల్సిన దానికన్నా ఎక్కువ ఉందని ఈ నెల మూడున నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) కు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) ఒక నివేదిక ద్వారా తెలియజేసింది. ఇటీవల ఒక కేసు విచారణలో ఎన్జీటీ ధర్మాసనం ఈ నివేదికను సమీక్షించి ఆందోళన వ్యక్తం చేసింది. కాలుష్య నియంత్రణ చర్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని తాము కోరిన స్పందించని ఉత్తరప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (యుపిసిబి)పై ఎన్జిటి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది.

### త్రివేణి సంగమ ప్రాంతం

మహా కుంభమేళా సందర్భంగా కోట్లాదిమంది భక్తులు పుణ్యస్నానాలు చేస్తున్న త్రివేణి సంగమ ప్రాంతంలో నీటి నాణ్యత దారుణంగా పడిపోయింది. మొరుగుతో నీరు కలుషితం అయిపోయింది. ఇక్కడే నీటి కాలుష్యం ప్రాథమిక ప్రమాణాల స్థాయి మించిపోయి స్నానానికి అనుకూలం కాని విధంగా మారిపోయింది. నీటిలో ఫేకల్ కొలీఫామ్ బ్యాక్టీరియా స్థాయిని మించి పెరిగిపోయింది. తాము పరీక్షించిన అన్ని ప్రాంతాల్లోనూ ఆ బాక్టీరియా ఉండాల్సిన దానికన్నా ఎక్కువ ఉందని ఈ నెల మూడున నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి) కు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) ఒక నివేదిక ద్వారా తెలియజేసింది. ఇటీవల ఒక కేసు విచారణలో ఎన్జీటీ ధర్మాసనం ఈ నివేదికను సమీక్షించి ఆందోళన వ్యక్తం చేసింది. కాలుష్య నియంత్రణ చర్యలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని తాము కోరిన స్పందించని ఉత్తరప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (యుపిసిబి)పై ఎన్జిటి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ కేసులో బుధవారం జరిగే తదుపరి విచారణకు యూపి పిసిబి సభ్య కార్యదర్శితో పాటు ఇతర అధికారులు పాల్గొనాలని ఆదేశించింది. కాగా త్రివేణి సంగమంలో నీటి నాణ్యత పై అడిషనల్ కలెక్టర్ వివేక్ చతుర్వేది వివరణ ఇచ్చారు. పుణ్యా స్నానాలకు వీలుగా నదిని ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నామని తెలిపారు. అన్ని ఘాట్లలో పిసిబి బృందం ప్రతిరోజు నీటి పరీక్షలు చేస్తుందని, నీటి నాణ్యత నియంత్రణలో ఉందని చెప్పారు. పువ్వులు, కొబ్బరికాయలు, ఇతరత్రా పూజా సామాగ్రిని ప్రతి రెండు గంటలకు ఒకసారి మిషన్లో సాయంతో తొలగిస్తున్నామని వెల్లడించారు. మహా కుంభమేళా పూర్తయ్యే వరకు నదిలో నీటిని శుభ్రంగా ఉంచడానికి నిరంతరం పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మహా కుంభమేళ నిర్వహణకు ?7,000 కోట్లు కేటాయించిన యూపీ ప్రభుత్వం.. జలాలు, వ్యర్థాల నిర్వహణకు రూ.1600 కోట్లు ఖర్చుపెడుతోంది. అత్యాధునిక పద్ధతుల్లో మురుగనీటి నిర్వహణ, వ్యర్థాల తరలింపు ప్రక్రియను చేపడుతోంది.

### 55 కోట్ల మంది పుణ్యస్నానాలు పూర్తి..

మహా కుంభమేళాలో నెల రోజులకు పైగా కొనసాగుతోంది. ఇప్పటివరకు 55 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించారని యూపీ ప్రభుత్వం వెల్లడించింది. దేశంలో సనాతన ధర్మాన్ని పాటించే 110 కోట్ల జనాభాలో సగం మంది మూడు నదుల సంఘంలో స్నానాలు చేశారని, ఈ సంఖ్య మహాకుంభముంచే ఈనెల 26 నాటికి 60 కోట్లు దాటుతుందని ఒక ప్రకటనలో పేర్కొంది. దేశంలోని దాదాపు 143 కోట్ల మంది జనాభా ఉండగా.. ఇప్పటివరకు 38 శాతానికి పైగా ప్రజలు పుణ్యస్నానాలు చేశారని తెలిపింది. మహా కుంభమేళా ప్రారంభానికి ముందు ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో 405 కోట్ల మంది భక్తులు పాల్గొంటారని యోగి సర్కార్ అంచనా వేసింది. అయితే ఆ సంఖ్య ఈనెల 14వ తేదీకే 50 కోట్లు దాటిందని ప్రభుత్వం పేర్కొంది. ఇందులో అత్యధికంగా మౌని అమావాస్య రోజున దాదాపు 8 కోట్ల మంది పవిత్ర స్నానాలు చేసినట్లు వెల్లడించింది.



# జగన్‌తో స్నేహంగా ఉంటూ..

## ఏపీ జలదోపిడీకి సహకరించారు

### : మంత్రి ఉత్తమ్

ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీకి భారాస ప్రభుత్వం సహకరించిందని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు కేవలం 200 టీఎంసీలు సరిపోతాయని చెప్పిన ఘనత భారాసది అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణకే 500 టీఎంసీలు కావాలని వాదన ప్రారంభించామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే మహబూబ్‌నగర్ జిల్లా అద్భుతంగా ఉండేదన్నారు. భారాస ప్రభుత్వం వల్లే తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. జగన్‌తో స్నేహంగా ఉంటూ.. ఏపీ జలదోపిడీకి భారాస సహకరించిందన్నారు. జగన్ పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతున్నా, అక్రమంగా ముచ్చుమర్రి నిర్మిస్తున్నా కేసీఆర్ నోరెత్తలేదని మండిపడ్డారు.

"కాళేశ్వరం ప్రాజెక్టుతో నీళ్లు రాలేదు కానీ.. భారాస నేత జేబులు నిండాయి. కాళేశ్వరంపై రూ.లక్షా 30వేల కోట్లు ఖర్చు చేస్తే మేడిగడ్డ కూలిపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు అప్పు తెలంగాణ ప్రజలు ఎన్నటికీ తీర్చలేనంత భారంగా మారింది. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస ప్రభుత్వం కనీసం టెలిమెట్రీలు కూడా ఏర్పాటు చేయలేదు. కృష్ణా జలాలను జగన్ ప్రభుత్వం బేసిన్ అవతలకు తరలిస్తుంటే పట్టించుకోలేదు. కృష్ణా జలాల్లో 299 టీఎంసీలు మన హక్కు అయితే 190 టీఎంసీల కంటే ఎక్కువగా ఎప్పుడూ వాడలేదు. కృష్ణా బేసిన్‌లో ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే మన వాటా పూర్తిగా వాడుకునేవాళ్లం. ఏదుల, దిండి ప్రాజెక్టులను కూడా పదేళ్లలో పూర్తి చేయలేదు" అని ఉత్తమ్ విమర్శించారు.

కాళేశ్వరంపై రూ.లక్షల కోట్లు ఖర్చు చేసే మేడిగడ్డ కూలిపోయింది.. ప్రాజెక్టు వల్ల నీళు రాలేదు కానీ.. వాళ్ల జేబులు నిండాయంటూ బీఆర్ఎస్ నేతలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన జలసౌధలో మాట్లాడుతూ.. కాళేశ్వరం కూలిపోయింది.. పాలమూరు కింద ఒక్క ఎకరం ఆయకట్టు రాలేదని విమర్శలు గుప్పించారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు.

"కృష్ణా వాటర్‌లో తెలంగాణకు అన్యాయం జరగొద్దని.. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌కు వివరించా.. పదేళ్ల పాటు అధికారంలో ఉండి.. టెలిమెట్రిక్ ఏర్పాటు చేయలేక పోయారు. పదేండ్ల పాటు తెలంగాణకు కృష్ణా జలాల్లో అన్యాయం జరిగేలా నిర్ణయం తీసుకున్నారు. పాలమూరు రంగారెడ్డి పూర్తి చేయలేదు. పదేండ్ల కాలంలో నీటి కేటాయింపులు సాధించలేదు. శ్రీశైలం, నాగార్జున సాగర్ రిపేర్లను కూడా మేమే ముందుకు తీసుకెళ్తున్నాం" అని ఉత్తమ్ తెలిపారు. కాళేశ్వరం కూలితే.. స్వయంగా ఎన్‌డీఎస్‌ఏ రంగంలోకి దిగి విచారణ చేపట్టింది. ప్రాథమిక విచారణలోనే.. ప్రాజెక్టు డిజైన్ తప్పు ఉందని స్పష్టం చేసింది. నీళ్లు నింపవద్దని స్వయంగా ఎన్‌డీఎస్‌ఏ లిఖిత పూర్వకంగా లేఖ రాసింది. ప్రాజెక్టుల్లో కమీషన్ కోసం 12 శాతం వడ్డీకి రుణాలు తెచ్చారు. ప్రాజెక్టుల రుణాలను నెగోషియేట్ చేసి 7 శాతానికి తగ్గించాం." అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# రాజలింగం హత్యపై

## మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు

**మొదటి పేజీ తరువాయి**

బాధిత కుటుంబం కేసీఆర్, కేటీఆర్, గండ్ర పేర్లు చెబుతోందని అన్నారు. రాజలింగం కేసులో సీజే సుమోటోగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజలింగం హత్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం సీరియస్‌గా ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం పోలీస్ దర్యాప్తు జరుగుతోందని.. అన్ని విషయాలు బయటకు తీస్తామన్నారు. అవినీతి ప్రశ్నిస్తే చంపేయటంతో పాటుగా.. నేరాన్ని దాచేందుకు నీటి వివాదం లేపుతున్నారాని హరీష్ రావుపై ఫైరయ్యారు. 'కృష్ణా నదీ నీటి దోపిడీకి అసలు కారణం ఎవరు? అప్పటి ఏపీ సీఎం వైఎస్ జగన్‌తో దోస్తానా చేసి శ్రీశైలం, నాగార్జున సాగర్ నీళ్లు దోచి పెట్టింది నువ్వే కదా?' అని ఫైరయ్యారు.

ఇక తన భర్త హత్యపై రాజలింగం భార్య సంచలన ఆరోపణ చేశారు. రేపో మాపో మేడిగడ్డ కేసు గెలుస్తామని తెలిసి హత్య చేసారన్నారు. ఈ హత్య వెనుక మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, అతని అనుచరుడు హరిబాబు హస్తం ఉందన్నారు. తన భర్తకు గండ్ర రూ.10 లక్షలు ఆఫర్ చేశారని.. డబ్బులకు లొంగకపోవటంతోనే హత్య చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. హంతకులను పట్టుకొని న్యాయం చేయాలన్నారు.

కాగా, ఈ హత్యతో తనకు ఎలాంటి సంబంధం లేదని గండ్ర వెల్లడించారు. రాజలింగంపై అనేక భూ వివాద కేసులు ఉన్నాయని.. ఆ కక్షతోనే హత్య జరిగి ఉండొచ్చన్నారు. ఈ కేసులో నిస్పక్షపాత దర్యాప్తు జరిపి దోషులను తేల్చాలన్నారు. మంత్రి కోమటిరెడ్డి కావాలనే తమపై దుష్ప్రచారం చేస్తున్నారు. రాజలింగం హత్య దోషులను తేల్చేందుకు సీబీసీఐడీ విచారణ జరిపినా అభ్యంతం లేదన్నారు.

# కేసీఆర్‌కు మహేష్ కుమార్ సెటైర్లు

**మొదటి పేజీ తరువాయి**

### పగటి కలలు కాదు

రాజకీయాల్లో కేసీఆర్ శకం ముగిసిందన్నారు. ఉద్యమ నేతగా ఆయనకు గౌరవిస్తామన్నారు.పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిని నిలబెట్టే సత్తా లేని బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఫామ్ హౌస్‌లో పెన్ను పేపర్‌తో గీస్తే గ్రాఫ్ పడిపోతుందా? ప్రశ్నలు రైజ్ చేశారు. రాష్ట్రంలో56 శాతం బీసీలు మా వెంట ఉంటే గ్రాఫ్ ఎలా పడిపోతుందన్నారు. ఏడాదిలో 56 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇకనైనా కేసీఆర్, బీఆర్ఎస్ పగటి కలలు మానుకోవాలని హితవు పలికారు.

రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఉండని, ఉంటే తండ్రి-కొడుకులు మాత్రమే ఉంటారన్నారు. కవిత, హరీష్‌రావు దిక్కులు చూస్తున్నారని, ఈ విషయం అందరికీ తెలుసన్నారు. ముస్లిం పేరు చెప్పి ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీజేపీ చూస్తోందన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో అన్ని సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేవలం ఎనిమిదినెలల్లో 56 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఇంకా ఉద్యోగాలు భర్తీ చేస్తూనే ఉంటామన్నారు.

# కోర్టుకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల వేళ.. ప్రచారంలో భాగంగా ఆయన చేసిన ప్రసంగంపై నాటి బీఆర్ఎస్ పార్టీ నేతలు.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్, మెదక్ జిల్లాలోని కౌడిపల్లి, హైదరాబాద్‌లోని బేగం బజార్, తిరుమలగిరి, పెద్దవూర, కమలపూర్‌తోపాటు నల్గొండలో మొత్తం తొమ్మిది కేసులు రేవంత్ రెడ్డిపై నమోదయ్యాయి.

ఈ కేసుల్లో సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా కోర్టుకు హాజరయ్యారు. అలాగే బీజేపీ రిజర్వేషన్లు తొలగిస్తుందంటూ.. గత ఎన్నికల్లో వీడియో సైతం విడుదల చేసిన వ్యవహారంలో ఆయనపై కేసు నమోదు అయింది. ఆ సమయంలో పీసీసీ చీఫ్‌గా రేవంత్ రెడ్డి ఉన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి.. ఈ రోజు కోర్టుకు హాజరయ్యారు.

సీఎం కోర్టుకు వస్తుండడంతో.. నాంపల్లిలో కోర్టు వద్ద భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఇక ఈ కేసు తదుపరి విచారణ మార్చి 23వ తేదీకి వాయిదా వేశారు. అయితే టీపీసీసీ చీఫ్ తిరుపతి వర్మ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతగా రేవంత్ రెడ్డి ఉన్న సమయంలో ఈ కేసులను నమోదు చేశారని కోర్టుకు వివరించారు.



# కరీంనగర్ డెయిరీ సీజ్..

## రహదారిపై పాడి రైతుల ధర్నా



వేములవాడ మండలం అగ్రహారం కరీంనగర్ డెయిరీ పాలశీతలీకరణ కేంద్రం వద్ద కరీంనగర్ - సిరిసిల్ల రహదారిపై పాడి రైతులు బైఠాయించారు. పాల డెయిరీకి సంబంధించి పర్మిషన్ లేదని.. టౌన్ ప్లానింగ్ అధికారి, డిఆర్డిఏ, పంచాయతీ అధికారులు సీజ్ చేశారు. దీంతో విషయం తెలుసుకున్న కరీంనగర్ డెయిరీ పాడి రైతులు దాదాపు 200 మంది కరీంనగర్ - సిరిసిల్ల రహదారిపై బైఠాయించారు. గంటన్నర పాటు రాస్తారోకో చేయడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ అయ్యింది. దాదాపు అర కిలోమీటర్ వరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆర్డిఓ రాజేశ్వర్ పాడి రైతులతో చర్చించాలని డిమాండ్ చేశారు. డెయిరీని తెరిచే వరకు ఆందోళన విరమించేది లేదని పట్టుబట్టారు. మాకు పది రోజులు టైం ఇస్తే పర్మిషన్ తీసుకుంటామని రైతులు చెప్పినా అధికారులు వినిపించుకోలేదు.

తాము తెచ్చిన పాలను ఎక్కడ పోయాలంటూ ఆర్డిఓ రాజేశ్వరరావును నిలదీశారు. ప్రత్యామ్నయంగా విజయ డెయిరీకి పాలు పోయాలని ఆర్డిఓ సూచించడంతో రైతులందరూ వాగ్వివాదానికి దిగారు. పోలీసులు భారీ ఎత్తున మోహరించారు. పాల డెయిరీకి వేసిన సీజ్‌ను తొలగించే వరకు ఆందోళన కొనసాగిస్తామని రైతులు అధికారులను హెచ్చరించారు.

# హత్యా రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకే అలవాటు

## మాజీ ఎమ్మెల్యే గండ్రా వెంకటరమణా రెడ్డి

**మొదటి పేజీ తరువాయి**

ఈ హత్యను బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, హరీశ్‌రావుకు ఆపాదించాలని కాంగ్రెస్ శతవిధాల ప్రయత్నించడం దుర్మార్గం. స్థానిక భూవివాదం నేపథ్యంలో ఈ హత్య జరిగిందని ఎఫ్ఐఆర్ కూడా నమోదైంది. కొందరి ఒత్తిడితో రాజలింగ మూర్తి భార్య నాపై ఆరోపణలు చేస్తున్నారు అని వెంకట రమణారెడ్డి తెలిపారు.

ఈ హత్యపై సీబీఐ, సీఐడీ విచారణను కాంగ్రెస్ నేతలు కోరుతున్నారు. ఎలాంటి విచారణ చేసుకున్నా మాకు అభ్యంతరం లేదు. మేడిగడ్డపై రాజలింగమూర్తి కోర్టులో కేసు వేశారు. దాన్ని న్యాయపరంగా ఎదుర్కొంటున్నాం. మృతుడిపై భూ వివాదాల ఆరోపణలు ఉన్నాయి.. రౌడీ షీట్ కూడా ఉంది. బీఆర్ఎస్‌పై, నాపై ఆరోపణలు చేయడం ద్వారా విచారణను ప్రభావితం చేయడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. హత్యలో అరెస్టయిన వ్యక్తుల పేర్లతో రాజలింగ మూర్తి పోలీసులకు పిర్యాదు కూడా చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి మతి భ్రమించింది. బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారు అని మాజీ ఎమ్మెల్యే ధ్వజమెత్తారు.

హత్యారాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి అలవాటు.. బీఆర్ఎస్ హత్యారాజకీయాలను ప్రోత్సహించదు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంపై కూడా కోమటిరెడ్డి నల్లగొండ మున్సిపల్ చైర్మన్‌ను హత్య చేశారని ఆరోపించారు. వేముల వీరేశం ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. కోమటిరెడ్డి పూటకో మాట మాట్లాడతారు.. ఆయన నోటికి మొక్కాలి. పోలీసులు నిస్పాక్షిక విచారణ జరిపి దోషులకు కఠిన శిక్షలు పడేలా చేయాలి. కాంగ్రెస్ నేతలు కుటిల రాజకీయాలు మానుకుంటే మంచిది అని గండ్రా వెంకటరమణా రెడ్డి హెచ్చరించారు.

# సుప్రీం తీర్పు వల్లే ఎస్సీ వర్గీకరణకు బాటలు..

## రేవంత్, మోదీ చేసిందేమీ లేదు : ఎమ్మెల్సీ కవిత

**మొదటి పేజీ తరువాయి**

ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఏమీ లేదు. షమీమ్ అక్తర్ కమిషన్ నివేదికను బయటపెట్టి.. వెంటనే వర్గీకరణ చేయాలి. దళితుల మధ్య పంచాయితీ పెట్టవద్దు.. ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ ఉండాలి. ఎస్సీ వర్గీకరణ పేరు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మరో మోసం చేశారు. వర్గీకరణకు, ఉద్యోగాల కల్పనకు ముఖ్యమంత్రి లింక్ పెడుతున్నారు. వర్గీకరణ వంకతో జాబ్ క్యాలెండర్ అమలును నిలిపివేయవద్దు. కోర్టు తీర్పు వచ్చి 6 నెలలు గడిచినా ఆలూలేదు చూలు లేదన్నట్లుగా ఉందని కవిత విమర్శించారు.

రేవంత్ రెడ్డి మాటలు చెబితే నమ్మరని ఢిల్లీ నుంచి ప్రియాంగా గాంధీని తీసుకొచ్చి హామీ ఇప్పించారు. దళిత కుటుంబాలకు రూ. 10 లక్షలకు బదులు 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు. ముఖ్యమంత్రికి ప్రభుత్వాన్ని నడపడం చేతకావడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి కుదేలు చేశారు. ఇప్పటికే కేసీఆర్ మంజూరు చేసిన దళిత బంధు నిధులను విడుదల చేయాలి. ధైర్యం ఉంటే 18 వేల దళిత కుటుంబాలకు దళిత బంధు డబ్బులను డిమాండ్ చేయాలి. బడ్జెట్ ప్రవేశపెట్టే ముందే ఈ డబ్బులు విడుదల చేయాలి. ఎస్సీలకు బడ్జెట్‌లో 33 వేల కోట్లు కేటాయించి.. కేవలం 9800 కోట్లే ఖర్చు చేశారని కవిత తెలిపారు.

రేవంత్ రెడ్డిది మనసున్న ప్రభుత్వం కాదు.. మానవత్వం కూడా లేదు. రేవంత్ రెడ్డి ఆలోచన చిన్నది.. చూపు పెద్దవాళ్లపైనే ఉంది. అందుకే 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి పూలదండ కూడా వేయలేదు. అంబేద్కర్‌ను, ఆయన వారసులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారు. అంబేద్కర్ జయంతిలోపు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కేబినెట్ మొత్తం వెళ్లి పూలదండలు వేయాలి. లేదంటే ప్రభుత్వం మూసివేసిన గేట్లను బద్దలుకొట్టి మేమే అంబేద్కర్‌ను గౌరవించుకుంటాం. అంబేద్కర్‌ని గౌరవించని ముఖ్యమంత్రి..మన ఆకలిని అర్థం చేసుకుంటారా..? అని కవిత ప్రశ్నించారు.

అట్టడుగు వర్గాల వారిని వేలు పట్టుకొని ముందుకు నడిపించాలన్నది కేసీఆర్ ఆలోచన. పేదలు, అణగారిన వర్గాల కోసం పనిచేయాలని కేసీఆర్ ఎప్పుడూ అంటున్నారు. దళితులను ధనవంతులను చేయాలన్న ఉద్దేశంతో దళిత బంధును ప్రవేశపెట్టారు. ఎన్నికల కోసం..రానున్న తరాల కోసం కేసీఆర్ ఆలోచిస్తారు. అన్ని వర్గాలకు ఆత్మబంధువు అంబేద్కర్. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ప్రత్యేక తెలంగాణ సాధ్యమైంది. అంబేద్కర్‌పై ప్రేమను ప్రదర్శించడానికి 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారు అని కవిత పేర్కొన్నారు.

# హిమాలయాలకు వెళ్తున్నారా పవన్

## అంటూ అడిగిన ప్రధాని మోడీ

**మొదటి పేజీ తరువాయి**



దేశ రాజధాని ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా గురువారం రోజు ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఆరుగురు మంత్రులు కూడా ఆ వేదికపైనే ప్రమాణం చేయగా.. ప్రధాని మోదీ సహా అనేక మంది అతిథిలు వచ్చారు. ఈక్రమంలోనే ప్రమాణ స్వీకారం అనంతరం ప్రధాని మోదీ అతిథులుందరినీ ఆప్యాయంగా పలకరించారు. ముఖ్యంగా ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత అయిన పవన్ కల్యాణ్‌తో మరింత ప్రేమగా మాట్లాడారు. ఏమయ్యా హిమాలయాలకు వెళ్లిపోవాలని ప్లాన్ చేస్తున్నావా ఏంటి అంటూ ప్రశ్నించారు. మరి దీనికి పవన్ కల్యాణ్ ఏమని సమాధానం చెప్పారో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

ఇటీవలే ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించగా.. ఈరోజు ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే డిప్యూటీ సీఎంగా పర్వేష్ వర్మ, స్పీకర్‌గా విజేందర్ గుప్తా.. మంత్రులుగా ఆశిష్ సూద్, మంజీందర్ సింగ్ సిర్సా, పంకజ్ కుమార్, కపిల్ మిశ్రా, రవీంద్ర ఇంద్రజ్‌లు ప్రమాణం చేశారు. అయితే ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, బీజేపీ అగ్రనేతలు వచ్చారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం హాజరయ్యారు.

అయితే ప్రమాణ స్వీకారం తర్వాత ప్రధాని మోదీ ఈకార్యక్రమానికి వచ్చిన అతిథులతో ఆప్యాయంగా మాట్లాడారు. నవ్వుతూనే ప్రతీ ఒక్కరి దగ్గరకు వెళ్లి మరీ పలకరించారు. ముఖ్యంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ప్రేమగా మాట్లాడారు. ఆయన్ను చూడగానే నవ్వుతూ.. ఏంటయ్యా హిమాలయాలకు వెళ్లిపోవాలని ప్లాన్ చేస్తున్నావా ఏంటంటూ ప్రశ్నించారు. దీనికి షాకైన పవన్ కళ్యాణ్ ఏం చెప్పాలో తెలియక నవ్వుతూ చూశాడు. కానీ అంతలోనే మళ్లీ ప్రధానియే అందుకుని.. వద్దులే నీవు ఇక్కడ చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని చెప్పారు.

ప్రధాని మోదీ ఇలా మాట్లాడడం చూసి పవన్ కల్యాణ్, ఏపీ సీఎం చంద్రబాబు సహా అంతా నవ్వారు. మోదీ కూడా నవ్వుతూనే.. అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధనేత పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడుతూ.. మోదీ తనపై చేసిన వ్యాఖ్యలను వివరించారు. నవ్వుకుంటూనే ఆయన హిమాలయాలకు వెళ్లిపోవాలని ప్లాన్ చేశావా అని అడిగినట్లు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. మీరు కూడా ఓసారి చూసేసి ఏమనిపిస్తుందో కామెంట్ల రూపంలో వెల్లడించండి.

# ప్రజల సొమ్ముతో అధికారుల జల్సా

మొదటి పేజీ తరువాయి


మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ వాహనాలకు నెలకు 1000 లీటర్ల వరకు డీజిల్ వినియోగించే అవకాశం ఉంది. అయితే, వారివి చిన్న ప్రయాణాలే అయినా, వందల కిలోమీటర్ల మేర తిరిగినట్లు తప్పుడు లెక్కలు చూపిస్తూ, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## పెరిగిన డీజిల్ ఖర్చు

జిహెచ్ఎంసీ లెక్కల ప్రకారం, ప్రతి రోజూ 15 లక్షల రూపాయలకు పైగా డీజిల్ ఖర్చు చూపిస్తున్నట్లు తెలుస్తోంది. సెలవు రోజులలో కూడా డీజిల్ వినియోగం నమోదవ్వడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అధికారుల వ్యక్తిగత ప్రయోజనాల కోసం, అధికారిక వాహనాలను కుటుంబ సభ్యులు కూడా ఉపయోగిస్తున్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది.ఒక జిహెచ్ఎంసీ అధికారి ఇంటి నుంచి ఆఫీసుకు వెళ్తూ రోజుకు 30-50 కిలోమీటర్ల ప్రయాణం మాత్రమే చేస్తారని అంచనా. కానీ, వారిని రోజుకు 100 కిలోమీటర్ల మేర తిరిగినట్లు చూపిస్తూ డీజిల్ కూపన్లు వాడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వీటితో పాటు జిహెచ్ఎంసీ అధికారి ఒకసారి పదవిలోకి వచ్చిన తర్వాత, తమ సొంత కారును జిహెచ్ఎంసీ అద్దె కారుగా మార్చుకుని, ప్రతి నెలా లక్షల్లో అద్దె వసూలు చేసుకుంటున్నట్లు సమాచారం.

### అధికారుల అక్రమాలు - విచారణకు నోచుకుంటాయా?

జిహెచ్ఎంసీలో వాహనాల దుర్వినియోగంపై తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో, కమిషనర్ ఇలంభరితి దీనిపై విచారణకు ఆదేశాలు జారీ చేశారు. జిహెచ్ఎంసీకి చెందిన అన్ని వాహనాల వినియోగానికి సంబంధించిన పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా అధికారులకు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. అయితే, ఇది వాస్తవ విచారణా? లేక అధికారి లెక్కలు చెప్పిన విధంగా ఫైళ్లలోనే ముగిసిపోతుందా? అన్న అనుమానం ప్రజల్లో నెలకొంది.జిహెచ్ఎంసీ కార్పొరేషన్ నగరవాసుల అవసరాలను తీర్చడానికి కృషి చేయాలి. కానీ, ప్రజల నుంచి వసూలు చేస్తున్న డబ్బులను అధికారుల వ్యక్తిగత లాభార్జనకు వినియోగించడమే ప్రధాన కార్యక్రమంగా మారిపోతే, నగరవాసులకు అందాల్సిన సేవలు మరింత దూరమవుతాయి. ప్రజల సొమ్మును అధికారుల ఫలహారంగా మారనీయకూడదని, దీనిపై ప్రభుత్వ స్థాయిలో దర్యాప్తు జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




జిహెచ్ఎంసీకి సంబంధించి ఇటువంటి అక్రమాలు వెలుగులోకి రావడం కొత్తేమీ కాదు. కానీ, ఇంతటి భారీ స్థాయిలో వాహనాల దుర్వినియోగం జరుగుతుండడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశంగా మారింది. నిష్పక్షపాత దర్యాప్తు జరిగి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటేనే, ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా అడ్డుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.ఇప్పటికైనా జిహెచ్ఎంసీ నిధులను పారదర్శకంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలి. జిహెచ్ఎంసీలో కొనసాగుతున్న డీజిల్ దుర్వినియోగం, అక్రమాలపై ప్రభుత్వం కఠినంగా స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని నగరవాసులు ఆశిస్తున్నారు. ప్రభుత్వం దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి!

# ఢిల్లీలో రేవంత్ దీక్ష ?

మొదటి పేజీ తరువాయి

బీసీలకు స్థానికసంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలుచేస్తామని 2023 ఎన్నికలకు ముందు కామారెడ్డిలో రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఎప్పుడు అమలుచేస్తారంటు ప్రతిపక్షాలు బాగా గోలచేస్తున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలంటే ముందు వాళ్ళ జనాభా ఎంతో తేలాలని కులగణన చేయించింది ప్రభుత్వం. అందులో బీసీలు, ముస్లింల్లోని బీసీలు కలిపి 56 శాతం ఉన్నట్లు తెలింది. అయితే కులగణనకు 3.5 లక్షల కుటుంబాల్లోని 16 లక్షల మంది ప్రజలు దూరంగా ఉండిపోయారు. తాము కులగణనకు సహకరించేదిలేదని చెప్పారు. దాంతో ప్రభుత్వం చేయించిన కులగణనంతా బోగస్ అంటు ప్రతిపక్షాలు ఆరోపణలతో విరుచుకుపడ్డాయి.

అందుకనే మరోసారి కులగణన చేయించాలని రేవంత్ డిసైడ్ అయ్యాడు. మొన్నటి 16వ తేదీన మొదలైన రెండోసారి కులగణన ఈనెలాఖరు 28 వరకు జరుగుతుంది. ఇపుడు జరుగుతున్న కులగణన కేవలం మొదటిసారి సర్వేకి దూరంగా ఉన్న 3.5 లక్షల కుటుంబాల కోసం మాత్రమే. ఇపుడు జరుగుతున్న సర్వే కూడా పూర్తయితే తెలంగాణలో కులాలవారీగా జనాభా ఎంతన్న విషయం కచ్చితంగా తేలుతుంది. 28వ తేదీన కులగణన పూర్తవ్వగానే ఆ నివేదికను క్యాబినెట్ పరిశీలించి అసెంబ్లీలో చర్చకు పెట్టాలన్నది రేవంత్ ఆలోచన. అందుకనే మార్చి మొదటివారంలో సుమారు నాలుగురోజులు ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించేందుకు రెడీ అవుతున్నాడు. కులగణనకు అసెంబ్లీ తీర్మానం చేయించటంతో పాటు ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేయించటమే ప్రత్యేక సమావేశాల ఉద్దేశ్యం.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించటం రేవంత్ చేతిలోని పనికాదు. ఎందుకంటే రిజర్వేషన్ల అంశం కేంద్రప్రభుత్వ పరిధిలోనిది. రిజర్వేషన్లు పెంచాలన్నా, తగ్గించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారముంది. అందుకనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేయాలన్న అసెంబ్లీ తీర్మానాన్ని రేవంత్ ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి పంపాలని డిసైడ్ అయ్యింది. మార్చిలో ఎలాగూ పార్లమెంటు సమావేశాలు జరగబోతున్నాయి కాబట్టి అసెంబ్లీ తీర్మానాన్ని వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించేట్లుగా నరేంద్రమోడీపై ఒత్తిడి తేవాలన్నది రేవంత్ ప్లాన్. అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని పార్లమెంటులో ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టి ఎందుకు ఆమోదింపచేస్తుందన్నది కీలకమైన ప్రశ్న. పార్లమెంటులో బిల్లుపెట్టి పాస్ చేసినా లాభం కాంగ్రెస్ కే. ఒకవేళ బిల్లు పెట్టడానికి కేంద్రప్రభుత్వం నిరాకరించినా లాభం కాంగ్రెస్ కే. ఈ విషయం మోడీకి కూడా బాగా తెలుసుకాబట్టే అసెంబ్లీ తీర్మానాన్ని వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా బహుశా అధ్యయనం పేరుతో మంత్రివర్గ ఉపసంఘాన్ని వేయచ్చని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

మోడీ ఆలోచనలు కాంగ్రెస్ కు బాగా తెలుసుకాబట్టే అసెంబ్లీ తీర్మాన్ని కేంద్రానికి పంపటంతో ఊరుకోకుండా పార్లమెంటు సమావేశాలు జరుగుతున్నపుడే ఢిల్లీకి వెళ్ళి దీక్షపేరుతో ఒత్తిడి తేవాలని రేవంత్ ప్లాన్ చేస్తున్నాడు. జంతర్ మంతర్లో పెద్ద బహిరంగసభ నిర్వహించాలన్నది రేవంత్ ఆలోచన. ఇదేసమయంలో పార్లమెంటులో కులగణన రిపోర్టుపై చర్చకు రాహుల్ గాంధి, కాంగ్రెస్ ఎంపీలు పట్టుబట్టాలని కూడా నిర్ణయించినట్లు పార్టీవర్గాల సమాచారం. తానొక్కడే ఢిల్లీలో దీక్షచేస్తే ఉపయోగం ఉండదు కాబట్టే మిత్రపక్షాలు, ప్రతిపక్షాలను కూడా తనతో పాటు తీసుకెళ్ళాలని నిర్ణయించాడు. మిత్రపక్షాలు ఎంఐఎం, సీపీఐ రేవంత్ తో ఢిల్లీకి వెళ్ళే అవకాశాలున్నాయి. మరి ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీలు వెళతాయా అన్నది వేచి చూడాలి.

# ఉపాధి అవకాశం లేక అవస్థలు పడుతున్న వలస కూలీలు

**వలస కూలీలకు ఉపాధి అవకాశం కల్పించండి**
**ఈద్గా కబరిస్తాన్ అధ్యక్షులు ఫహీమ్ దాదా**

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):రామవరం పరిరక్షణ కమిటీ చేపట్టిన నేను సైతం కార్యక్రమంలో భాగంగా గరిమెళ్ళ పాడు గిరిజన బిడ్డలకు ఈద్గా కబ్రిస్తాన్ కమిటీ సహకారంతో ఏడు కుటుంబాలకు ఉపాధినివ్వడం జరిగినది కబ్రిస్తాన్ ఈద్గా కబ్రిస్తాన్ అధ్యక్షులు ఫహీమ్ దాదా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ముస్తఫా మాట్లాడుతూ నేడు మనమందరం



కులమతాలకు అతీతంగా పనిచేయాల్సిన తరుణం ఏర్పడింది గరిమెళ్ళపాడు ఉపాధి లేక వలస కూలీలుగా మారడం ఎంతో బాధాకరమైన విషయం పూర్వ వైభవానికి మనమందరం కలిసి గరిమెళ్ళ పాడు గిరిజన బిడ్డలను ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ సంబంధిత అధికారులను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే కృషి చేస్తామని వారు చెప్పారు సుమారు 72 ఎకరాల స్థలం ఈరోజు నిర్వీర్యం అవ్వడం ఎంతోబాధాకరమైన విషయమని చెప్పారు ఉభయ రాష్ట్రాలకు ఈ ప్రాంతం నుండి లక్షలలో మొక్కలు సరఫరా జరిగేది వంద కుటుంబాలకు ఉపాధి దొరికేది పరోక్షంగా మరికొంతమందికి ఉపాధి అవకాశాలు వచ్చేవి ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని గరిమెళ్ళ పాడు కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ సభ్యులు వర్కింగ్ ప్రెసిడెంట్ షమ్మీ, సెక్రెటరీ రసూల్, ఉపాధ్యక్షులు ఖయ్యూమ్,జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ గౌస్, మొయినుద్దీన్, వెంకటేశ్వర్లు, రాధా, సుజాత, తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రికి పటిష్ట బందోబస్తు

వెంకటాపూర్,20ఫిబ్రవరి(క్రాంతిన్యూస్) :మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు పటిష్టమైన భద్రత అందించుటకు పోలీసులు ఎల్లవేళలా పనిచేస్తారని ములుగు డిఎస్పి ఎన్ రవీందర్ అన్నారు. గురువారం పాలంపేట లో గల ప్రపంచ ప్రసిద్ధ రామప్ప దేవాలయాన్ని ఆయన ములుగు సీఐ శంకర్ మరియు వెంకటాపూర్ ఎస్సై సతీష్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు స్థానిక పోలీసులచే పటిష్టమైన బందోబస్తును అందిస్తామని చెప్పారు. ముఖ్యంగా వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని పార్కింగ్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచనలు తెలియజేశారు. భక్తులకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ ఘాతాలు తెలవకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా విద్యుత్ అధికారులకు తెలియజేశారు. స్వామివారి కల్యాణ జరుగు ప్రదేశాన్ని పరిశీలించి తగు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. భక్తులకు స్వామివారి దర్శనం శీఘ్రంగా జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ములుగు సిఐ శంకర్ మరియు వెంకటాపూర్ ఎస్ఐ సతీష్ ఎండోమెంట్ అధికారులు మరియు పోలీసులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గారూ.. నీటి ఎద్దడి తీర్చండి..

## మంచి నీటి కోసం అల్లాడుతున్న అత్మూర్ గ్రామస్తులు

- అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే మంచినీటి సమస్య
- మంచినీళ్లు తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్న మహిళలు
- మంచినీటి సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్న గ్రామస్తులు





**పెద్దేముల్:** గుట్కేడు నీటికోసం గ్రామ ప్రజలు బిందెలతో పరుగులు తీస్తున్న దృశ్యం పెద్దేముల్ మండలం ఆత్కూరు గ్రామంలో వారం రోజులుగా చూడొచ్చు, మండల పరిధిలోని అత్కూరు గ్రామంలో ప్రజలు తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు. గ్రామానికి మంచినీటీ సరఫరా చేసే పైప్ లైన్ లీక్ కావడంతో గత వారం రోజులుగా నీళ్ల కొరతతో ప్రజలు అల్లాడుతున్నారు, దానికి తోడు మిషన్ భగీరథ నీళ్లు కుడా గ్రామానికి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామాల్లో ఉన్న చేతి పంపులు, గ్రామం బయట ఉన్న ఉన్న బోర్ల వద్ద నుంచి నీటిని తెచ్చుకుంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ఉన్నతాధికారులు స్పందించి తమ గ్రామానికి మంచినీటి సరఫరా చేయాలంటూ గ్రామస్తులు కోరారు..

అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన స్పందిస్తారు, వర్డు సభ్యుడు భీమా రాయుడు గ్రామానికి మంచి నీరు సరఫరా చేసే పైప్ లైన్ పగిలిపోయి అత్కుర్ గ్రామస్తులకు మంచి నీరు అందక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారనీ అధికారులకు ఎన్నిసార్లు తమ గోడు విన్నవించినా పట్టించుకునే నాథుడే కరువయ్యారని తమ గ్రామంలోని సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తోచడంలేదంటూ అన్నారు, గ్రామంలో నిటి సమస్య తీరకపోతే ఖాళీ బిందెలతో ఆందోళన చేస్తామని గ్రామ పంచాయితీ 3వ వార్డు మాజీ సభ్యుడు భీమా రాయుడు డిమాండ్ చేశారు,

### నీటి సమస్య తీర్చాలని మహిళల ఆగ్రహం

వారం రోజులుగా నల్ల నీళ్లు లేక కనీస సౌకర్యాలు, ఇంటి పని చేసుకోవడానికి ఛాల కష్టం అవుతుందాని ఎక్కడో ఊరి బయటకు వెళ్లి అందరు అక్కడికే వెళ్లి నీళ్ళు పట్టుకోవడంతో బిందెడు నిల్లకు సమయం వెచ్చించి నీళ్ళు పట్టుకోవాల్సిన పరిస్తితి ఏర్పడిందని అక్కడికి వెళ్లి నీళ్ళు తెచ్చుకునే వరకు ఛాల సమయం పడుతుందని దానివల్ల విద్యార్థుల పాఠశాలలకు వెళ్ళడానికి, తాము ఇంటి పనులు చేసుకొని పనికి వెళ్ళడానికి సమయం సరిపోవడంలేదంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు తక్షణమే నీటి సమస్య పరిష్కరించాలని తీవ్ర ఆగ్రహానికి లోనైన అత్కుర్ గ్రామ మహిళలు.

### అధికారులు పర్యవేక్షణ లేకపోవటంతోనే ఆత్కుర్ లో నీటి సమస్య: గ్రామస్తులు బ్రహ్మం

వేసవికాలం ప్రారంభంలోనే మంచినీటి ఎద్దడి ఉంటే ముందు రోజుల్లో మరింతగా నీటి కోసం ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఉంటుందోనని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవటంతోనే ఇటువంటి సమస్య గ్రామంలో ఉత్పన్నమవుతుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పందించి సంబంధిత అధికారులచేత గ్రామానికి త్రాగునీరు కొరతను గుర్తించి తక్షణమే తాగునీటి సదుపాయం కల్పించాలని గ్రామస్తుడు బ్రహ్మం డిమాండ్ చేశారు.





# గీతం అధ్యాపకుడు రవి హనుమంతుకు డాక్టరేట్



పటాన్ చెరు,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని టెక్నాలజీ విభాగం పరిశోధక విద్యార్థి, మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడు రవి హనుమంత డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'వివిధ ఆపరేటింగ్ పారామితులలో టెర్నరీ ఇంధనంతో ఇంధనంగా ఉన్న ఆర్ సీసీఐ ఇంజిన్ ప్రవర్తన, వ్యాయామ విశ్లేషణ మెరుగుదల' అనే అంశంపై సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.

రవి హనుమంత పరిశోధన అధ్యయనం ప్రకారం, అధునాతన దహన చాంబర్ డిజైన్ తో పాటు, టెర్నరీ ఇంధన మిశ్రమాలు, మెరుగుదల చేసిన ఇంజెక్షన్ పారామితులను ఉపయోగించి, ఆర్ సీసీఐ ఇంజిన్లు ఇంజిన్ సామర్థ్యాన్ని పెంచడానికి, ఉద్గారాలను తగ్గించడానికి స్థిరమైన విధానాన్ని అందిస్తాయి. ఇది వాటిని సాంప్రదాయ డీజిల్ ఇంజిన్ లకు ఆచరణీయమైన, ఆశాజకమైన ప్రత్యామ్నాయంగా చేస్తుంది.రవి హనుమంత సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.శ్రీనివాస్,పలు విభాగాల అధిపతులు,అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జాతీయస్థాయి టోర్నీకి కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థులు ఎంపిక- మాస్టర్స్ రామ్ లక్ష్మణ్



రామగుండం,20ఫిబ్రవరి(క్రాంతిన్యూస్)పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామానికి చెందిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కు చెందిన విద్యార్థులు సిరిసిల్లలో జరిగిన పార్కు పంపు ఆటో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇందులో తొమ్మిది గోల్డ్ మెడల్స్ , సిల్వర్ మెడల్స్ సాధించారు. అనంతరం స్కూల్ యాజమాన్యం, మాస్టర్స్ రామ్ లక్ష్మణ్ ను,గ్రాండ్ మాస్టర్ ,ఉత్తమ జాతీయ అవార్డు గ్రహీత కే. సదానందం అభినందించారు. అనంతరం రామలక్ష్మణులు మాట్లాడుతూ పెద్దపల్లి లో జరిగే జాతీయ స్థాయి పోటీలకి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం కు చెందిన విద్యార్థులు ఎంపిక అయ్యారని వారు తెలిపారు. ప్రతి విద్యార్థులు ముఖ్యంగా బాలికలు ఆత్మ రక్షణలో భాగంగా సెల్ఫ్ డిజైన్స్, కరాటేలో ప్రావీణ్యం పొందాలని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మాస్టర్స్ కోరారు

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాలి: జిల్లా కలెక్టర్

**రామంజాపూర్ ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ.**



వెంకటాపూర్,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):విద్యార్థులకు నాణ్యమైన, విద్య భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు.వెంకటపూర్ మండలం రామంజాపూర్ లోని ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ మెనూ ప్రకారం గా భోజనం నాణ్యతంగా, రుచికరంగా అందిస్తునారా, విద్య బోదిస్తున్న తీరును కలెక్టర్ వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైనింగ్ హాల్, పడక గదులు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని ఆహారం వండే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అన్నారు.స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు.విద్యార్థుల పట్ల తమ స్వంత పిల్లల్లా శ్రద్ధ వహిస్తూ, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యాబోధన, సరైన వసతి సదుపాయాలను కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆదివారం మెనులో విద్యార్థులకు అందించే భోజనం ఫోటోలు గూగుల్ షీట్ లో పంపాలని ఆదేశించారు.ఆకస్మిక తనిఖీ చేపటడతామని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అంగడి స్థలాన్ని కాపాడండి

**కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న తహసీల్దార్**
**కబ్జాలో ఓ బీజేపీ నేత కీలక సూత్రదారి**
**50ఏళ్ల క్రితం స్థలం దానం చేసిన దాది రామస్వామి**
**పథకం ప్రకారం దాన పత్రాలు మాయం**

వరంగల్,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో కబ్జాకు గురౌతున్న అంగడి స్థలాన్ని కాపాడాలని గ్రామ ప్రజలు గురువారం ఆందోళన చేపట్టారు. ఎల్లాపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 316లో సుమారు 4.15 గుంటల భూమి ఉంది.అట్టి భూమిని 1981లో అప్పటి గ్రామ సర్పంచ్ పాడి చంద్రారెడ్డి గ్రామ పంచాయితీ అవసరాల నిమిత్తం కొనుగోలు చేసినారు.అట్టి భూమిలో అప్పుడు ప్రజల అవసరాల కోసం అంగడి (సంత ) ఏర్పాటు చేయడం జరిగింది. కాలక్రమేణా సంత ఆగిపోయింది.1988 సంవత్సరంలో అప్పటి సర్పంచ్ గోలి రామకృష్ణ రెడ్డి అప్పటి మినిష్టర్ రంగారావు సహకారంతో ఎల్లాపూర్ గ్రామానికి పశువుల దవాఖాన కోసం అంగడి భూమిలో నుండి కొంత భూమిని అప్పటి పాలక వర్గం తీర్మానం చేసి కొంత స్థలాన్ని దవాఖాన కోసం కేటాయించడం జరిగింది.అందులో ప్రజల త్రాగు నీటి అవసరాల కోసం మంచినీటి భావిని కూడా తవ్వించడం జరిగింది. తదుపరి రంగారావు సహకారంతో గ్రామ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం హసన్ పర్తి గ్రామానికి వెళ్లి చదువుకుంటున్నారని గ్రహించి,ఎల్లాపూర్ కు ఉన్నత పాఠశాలను మంజూరు చేయించారు.అందుకు గానూ అట స్థలం కోసం ఇందులో నుండి కొంత భూమి కేటాయించడం జరిగింది.రెవెన్యూ రికార్డులలో కూడా అంగడి భూమి స్థలం గ్రామ పంచాయతీ అని నమోదు అయినది.

గ్రామ ప్రజల పాలిట శాపంగా మారిన ధరణి వ్యవస్థ : కాలక్రమేణా ధరణి గ్రామ ప్రజల పాలిట శాపంగా మారింది. రెవిన్యూ రికార్డుకు సంబంధించి ధరణిలో పాతవారు పట్టా కాలంలోని రావడంతో కబ్జాదారుల పాలిట వరంగా మారింది. ఇందుకుగాను అధికారులు లంచాలకు కక్కుర్తిపడి వారికి కొత్త పాసు బుక్కులు జారీ చేయడం జరిగింది. ఇట్టి విషయమై పలు మార్లు జిల్లా ఉన్నత అధికారులకు, హసన్ పర్తి తహసీల్దార్ కు,కలెక్టర్ కు కూడా వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఇది ఇలాఉండగా ప్రభుత్వ భూములు కాపాడవలసిన తహసీల్దార్ ఇట్టి భూమిని నాలా కాన్వార్శన్ చేయడం ఎంత వరకు సబబు అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇలా అక్రమ సంపాదన కోసం ఎంతటి పని చేయడానికి ఐనా వెనుకాడని అధికారిపై తక్షణమే చట్టరీత్య చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి :

జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసి అక్రమంగా జారీ చేసిన పాస్ బుక్కులు రద్దు చేసి అంగడి భూమిని ప్రజలకు అప్పగించాలని గ్రామ ప్రజలు కోరారు.రెండు మూడు రోజుల్లో జిల్లా కలెక్టర్ స్పందించకుంటే తహసీల్దార్ ఆఫీస్,ఆర్డిఓ ఆఫీస్ ముట్టడి చేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.



# తండ్రిలేని ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సహాయంతో అండగా నిలిచిన రెహమాన్ ఫౌండేషన్

**వివాహానికి 10,000/- రూపాయలు కానుక అందజేత**
**నిరుపేదలకు సేవ చేయడమే రెహమాన్ ఫౌండేషన్ లక్ష్యం : జాటోత్ దవిత్ కుమార్**



జైనూర్,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):లింగాపూర్ నిరుపేద ప్రజలకు సహాయం చేయడంలోనే సంతృప్తి ఉంటుందని లింగాపూర్ మండలం రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు : జాటోత్ దవిత్ కుమార్ అన్నారు. ఆసిఫాబాద్ నియోజకవర్గం లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద దంపతులు జాధవ్ సీతాబాయి కీ.శే. జాధవ్ మోహన్ కూమార్తే యాదేశ్వరి weds రాథోడ్ పవన్ కుమార్ వివాహానికి రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ : షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ సహకారంతో ఫౌండేషన్ సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ చేతుల మీదుగా ఆడబిడ్డ పెండ్లికి కానుకగా 10,000/- రూపాయలు పెద్దల సమక్షంలో గురువారం ఆడబిడ్డ తల్లికి అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ జంట కలకాలం ఆయురారోగ్యాలు, అష్టఐశ్వర్యాలతో ఉంటూ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా ఉండాలని దీవించారు. నిరుపేద ఆడబిడ్డ వివాహ కార్యక్రమానికి సాయం చేయాలనే మానవతా దృక్పథంతో పెండ్లి కూతురు తల్లికి ఆర్థిక సాయం అందించడం జరిగిందని రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు జాటోత్ దవిత్ కుమార్ తెలిపారు. ఆడపిల్లల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు భారం కాకుండా స్తోమత ఉన్న ప్రతి ఒక్కరు పేద కుటుంబాలకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు తన వంతు సహకారం అందించడం ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లిరెహమాన్ ఫౌండేషన్ సభ్యులు – జాధవ్ సుశీల్, జాధవ్ మారుతీ (పండు), జాధవ్ ప్రవీణ్, జాధవ్ నవీన్, చవాన్ కృష్ణ, వెంకటేష్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు ఉన్నారు

# భగవాన్ బుద్ధుడు, సామ్రాట్ అశోక, చత్రపతి శివాజీ, మహాత్మ పూలే, సాహు, అంబేడ్కర్ లు చూపిన మార్గంలో నడవాలి

**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

రామగుండం ,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ):శూద్రులకు ఆయుధం పట్టే హక్కు లేదన్న బ్రాహ్మణుల దురహంకారాన్ని చరిత్రలో తొలిసారి దిక్కరించి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన దీశాలి సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు బుధవారం సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతిని పురస్కరించుకొని అన్నపూర్ణ కాలనీలో సమతా సైనిక దళ్ ఎన్ టి పి సి పట్టణ కమిటీ సభ్యులతో కలిసి చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జోహార్లు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ శూద్ర రాజు సామ్రాట్ చత్రపతి శివాజీ నిజమైన చరిత్రను వివరించారు.



శివాజీ మహారాజ్ తండ్రి శూద్ర వర్గానికి చెందిన వ్యవసాయ కుటుంబం మరాఠా కున్బీ కులంకు చెందినవారని , తల్లి జిజియా మహార్ కులానికి చెందిన వారిని తెలిపారు. మహర్లు ఆనాడు సైన్యంలో యుద్ధ విద్యలో ఆరితేరిన వారు, శివాజీ తల్లి జిజియా కూడా గొప్ప యుద్ధ నీతి, రాజనీతి తెలిసిన మహిళ, లౌకిక విషయాలు వ్యవహారాలు నడపడంలో ధీరశాలి. జిజియా తనయుడు శివాజీని ప్రజాపాలకుడుగా తీర్చిదిద్దింది ఆమెనే, శివాజీకి చిన్నప్పటి నుంచే గొప్ప పాలకునిగా శిక్షణ ఇచ్చింది శివాజీని గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దుతూ తొలి గురువుగా శిక్షకురాలిగా జిజావు వివరించిన తీరు నేటి ఎందరో తల్లులకు ఆదర్శం

స్వతంత్ర మరాఠా రాజ్య స్థాపన :మరాఠాల్లో స్వతంత్ర రాజ్య కాంక్షలు లేకుండా బానిసలుగా సుమారు 18 సైనిక జాతులు ఉండేవి. ఈ జాతులు అన్ని పరాయి దేశ పాలకుల దగ్గర సర్దార్లుగా, చిన్న చిన్న సైనిక అధికారులుగా ఉండేవి. . ఈ సైనిక జాతులు ఆలోచన అనేది లేకుండా ఇతరుల కోసం తమలో తామర ఘర్షణ పడుతూ తమ కోసం కాకుండా ఇతరుల కోసం యుద్ధాలు చేస్తూ మరాఠాలు రక్తపాతాన్ని సృష్టించేవారు. ఈ సైనికులు గొప్ప యోధులు అయితే ఇతరుల రాజ్యం కాంక్ష కోసం బానిసలుగా పనిచేసేవారు. ఈ తరుణంలో మాతా జిజావు తన తండ్రి లకోజి రావు తన భర్త సహజీరావు తన తనయుడు శివాజీ లను కూర్చోబెట్టి మరాఠాలో స్వతంత్ర రాజ్య స్థాపన చేయాలని హితబోధ చేసింది. బానిసలుగా బ్రతకడం కన్నా స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించి ప్రజలకు మేలు చేయాలని ఆదేశించింది. దానికి అనుగుణంగా శివాజీ విదేశీ పాలకులకు వ్యతిరేకంగా యుద్ధంలో విజయం సాధించేలా స్ఫూర్తినిచ్చింది మాతా జిజియా తనతనిడు శివాజీని గొప్ప పోరాట యోధునిగా తీర్చిదిద్దింది.

మహారాష్ట్ర రాజకీయ పరిస్థితులు :మహారాష్ట్ర రాజకీయ చిత్రపటం నాడు ఎలా ఉందంటే ప్రజలు నిత్యం దోపిడీకి గురవుతుండేవారు మహారాష్ట్రలో ఉత్తరాన ముస్లిం పాలకులు మొగల్ చక్రవర్తులు ప్రారంభించారు మరొక ప్రక్కన దక్షిణ భాగాన కూడా ముస్లిం పాలకులు అదిల్సా కుదుబ్సా నిజాంసాలు పాలించేవారు. ఇది ఇలా ఉండగా బ్రాహ్మలు మరొక ప్రక్కన తమ రాజ్యాలను జమ్మూ కాశ్మీర్ నుండి మొదలుకొని ఉత్తర భాగంగా దక్షిణాది వరకు వ్యాపింప సాగారు. ఇలా దేశం అల్లకల్లోలంలో ఉంది. ప్రజలు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు ప్రజా సంక్షేమం గురించి ఏ పాలకులు పట్టించుకోకుండా ఉన్నారు. మహారాష్ట్ర రాజకీయ ఒక చిత్రం ఇలా ఉండగా విదేశీ ముస్లిం ఆక్రమణదారులు మరోవైపు దేశాన్ని తమ గుప్పెట్లోకి తెచ్చుకునేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు సాగించారు. బ్రాహ్మణులు ఈ ముస్లిం ఆక్రమణదారులకు అండగా నిలిచారు. ముస్లిం పాలకులతో వైవాహిక సంబంధాలు పెట్టుకుని రాజ్యంలో భాగస్వామ్యం పొందారు సామాన్య ప్రజలు ఇస్లాం మతం స్వీకరించారు ఇలాంటి నేపథ్యంలో ఛత్రపతి శివాజీ ముస్లిం పాలకులను ఎదిరించి స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పారు ఔరంగజేబు సైన్యాన్ని ఎదిరించి తన తల్లి జిజావు సూచనలు పాటిస్తూ ప్రజారక్షకుడిగా కీర్తి ప్రతిష్టలు పొందారు

చత్రపతి శివాజీ పట్టాభిషేకం

చత్రపతి శివాజీ శూద్ర కులం కావడంతో ఆనాటి బ్రాహ్మణులు ఆయనను చక్రవర్తిగా అంగీకరించలేదు. బ్రాహ్మణులు శివాజీ విషయంలో ఇలా అన్నారు ఛత్రపతి శివాజీ ఔరంగజేబును ఓడించిన గొప్ప సైనికుడిగా మేము ఒప్పుకుంటాం. అయితే అతను శూద్రుడైన కారణంగా మేము అతన్ని రాజుగా ఒప్పుకోలేం, అతన్ని చక్రవర్తిగా మేము పట్టాభిషేకం చేయలేం అంటే మంత్రివర్గం కోరిక మేరకు బ్రాహ్మణుల చేత పట్టాభిషేకం చేపిద్దామని పట్టాభిషేకం చేపించిన బ్రాహ్మణుడికి 1000 వరహాలు ఇస్తామని ప్రకటిస్తారు. ఒక కలకత్తా బ్రాహ్మణుడు తను పట్టాభిషేకం చేపిస్తానని వచ్చి అదే మనుధర్మం పద్ధతిలో శూద్రులు అంటరానివారుగా చూస్తూ తన ఎడమ కాలు బొటన వేలుతో నుదుటిపై తిలకం దిద్దబోగ చత్రపతి శివాజీ ఆగ్రహించి వెంటనే ఆ బ్రాహ్మణుడి తలను ఖండించి వరుణ వ్యవస్థను వ్యతిరేకించారు.

చత్రపతి శివాజీ తన తల్లి జిజియాబాయి అడుగుజాడల్లో నడిచి, తల్లి నేర్పిన గుణాలతో రాజ్యంలో స్త్రీలపైన వివక్షత లేకుండా, అందరినీ సమానంగా చూస్తూ, కుల,మతపరమైన బేధాలు లేకుండా రాజ్యాన్ని పాలించారని తెలిపారు. కొన్నాళ్ల తర్వాత మనువాద బ్రాహ్మణులు ముస్లింలతో జతకట్టి చత్రపతి శివాజీని చంపి, అతని చరిత్ర ఆనవాళ్లు లేకుండా చేయగా మహాత్మా జోతిరావు పూలే రాయఘడ్ లో ఉన్న శివాజీ సమాధిని కనుగొని సత్య శోధక సమాజం ఆధ్వర్యంలో మొదటిసారిగా శివాజీ జయంతి ఉత్సవాలను జరిపించారు. మహాత్మా జోతిరావు పూలే 1869లో శివాజీ మహారాజ్ ను కీర్తిస్తూ ఆయనపైన పొవాడ(మరాఠి సాంప్రదాయ కీర్తన)కూడా రాశారు.

తమ స్వార్థపు రాజకీయ స్వలాభం కోసం ఏ వర్గాలైతే కుట్రలు చేసి శివాజీను చంపారో ఇప్పుడు మళ్ళీ అదే శివాజీని తమకి అనుకూలంగా వ్రాసుకొని బహుజనులను రాజ్యానికి దూరం చేస్తున్నారని ఆరోపించారు. బహుజనులంతా ఛత్రపతి శివాజీ మహారాజ్ ,ఛత్రపతి సాహు మహారాజ్ ,మహాత్మా జోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని వారి ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ నాయకులు, సమతా ఫౌండేషన్ సభ్యులు దుర్గం ప్రమీల, ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నందు నందు వర్క్ మెన్ ఇన్ స్పెక్టర్ ల కు రక్షణపై అవగాహన కార్యక్రమం




భద్రాద్రి కొత్తగూడెం ,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): సింగరేణి సంస్థ అంతర్గత భద్రతా విభాగము వారు ఏక కాలములో మూడు రీజియన్ లలో వర్క్ మెన్ ఇన్ స్పెక్టర్ ల కు రక్షణ పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగినది. ఇందులో భాగముగా సింగరేణి సంస్థ కార్పొరేట్ ఏరియాలోని ఇల్లందు క్లబ్ నందు తేదీ 20.02.2025 న పని ప్రదేశాలలో తీసుకొనవలసిన భద్రత చర్యలపై అవగాహన కల్పించుట కొరకు కార్పొరేట్ అంతర్గత భద్రతా విభాగము వారు డిజిఎంఎస్(డైరక్టరేట్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ) సౌత్ సెంట్రల్ జోన్– హైదరాబాద్ వారి సహకారముతో కొత్తగూడెం రీజియన్ లోని కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు మరియు ఇల్లందు ఏరియాలలోని ఏరియా ఇంజనీర్లకు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్లకు మరియు అన్ని గనుల మరియు డిపార్ట్ మెంట్ ల సేఫ్టీ ఆఫీసర్లకు, వర్క్ మెన్ ఇన్ స్పెక్టర్ ల కు, గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం నాయకులకు కొత్తగూడెం ఇల్లందు క్లబ్ నందు జిఎం ( సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్ అధ్యక్షతన ఒక్క రోజు వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సింగరేణి డైరక్టర్(ఈఅండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డిఎంఎస్(మెకానికల్) సౌత్ సెంట్రల్ జోన్– హైదరాబాద్ ఎం.ఆరుముగమ్, డిడిఎంఎస్(మైనింగ్) సౌత్ సెంట్రల్ జోన్– హైదరాబాద్ కమలేశ్ కుమార్ వర్మ, డిడిఎంఎస్(ఎలక్ట్రికల్) సౌత్ సెంట్రల్ జోన్– హైదరాబాద్ నాగుల్ మీరా, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి ) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) మణుగూరు బ్రాంచ్ సెక్రటరీ వై.రామ్ గోపాల్ హాజరై ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఇటీవల చనిపోయిన వారికి 2 నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు అనంతరం ఈ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భముగా డైరక్టర్ (ఈఅండ్ ఎం) డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఉద్యోగులు అందరూ రక్షణ సూత్రాలు పాటిస్తూ సింగరేణి సంస్థని ప్రమాద రహిత సింగరేణి గా మార్చాలనే ఉద్దేశంతో మన సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు కొత్తగూడెం, రామగుండం మరియు బెల్లంపల్లి 3 రీజియన్ లలో ఆయా ఏరియాల ఏరియా ఇంజనీర్లకు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్లకు, అన్ని గనుల మరియు డిపార్ట్ మెంట్ ల సేఫ్టీ ఆఫీసర్లకు, వర్క్ మెన్ ఇన్ స్పెక్టర్ ల కు పని ప్రదేశాలలో తీసుకొనవలసిన భద్రతా చర్యలపై ఒక్క రోజు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ భద్రత చర్యలలో భాగముగా ఉద్యోగులు అందరూ సేఫ్టీ మేనేజ్ మెంట్ ప్లాన్ ను అనుసరించి గనుల మరియు డిపార్ట్ మెంట్ ల వారీగా భద్రతా సూత్రాలను పాటిస్తూ పని చేయాలని, బొగ్గు ఉత్పత్తి మరియు ఉత్పాదకత తో పాటు మన సేఫ్టీ మన భాద్యత అని మనతో పాటు మన తోటి కార్మికులకు కూడా రక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ వర్క్ షాప్ లో నేర్చుకున్న అంశాలను పని ప్రదేశాలలో ప్రతి ఒక్క ఉద్యోగి పాటించే లా చర్యలను తీసుకొని మరియు రక్షణ చర్యలలో ఉద్యోగులందరినీ భాగస్వామ్యులను చేయాలని తద్వారా సింగరేణి సంస్థను ప్రమాదాలు లేని సంస్థగా తీర్చి దిద్ది మన దేశములో అత్యుత్తమ సంస్థగా సింగరేణి సంస్థకు పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం డిఎంఎస్(మెకానికల్) సౌత్ సెంట్రల్ జోన్– హైదరాబాద్ ఎం.ఆరుమురుగమ్, డిడిఎంఎస్(మైనింగ్) సౌత్ సెంట్రల్ జోన్– హైదరాబాద్ కమలేశ్ కుమార్ వర్మ, డిడిఎంఎస్(ఎలెక్ట్రికల్) సౌత్ సెంట్రల్ జోన్– హైదరాబాద్ నాగుల్ మీరాగార్లు మాట్లాడుతూ ఎస్ఎంపి(సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్) మరియు ఎస్ఓపి(స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసద్యుర్స్) లను పని ప్రదేశాలలో పాటించేలాగా ఉద్యోగులకు అవగాహన కల్పించాలని తద్వారా ముందస్తు చర్యలను తీసుకోని ప్రమాధాలు నివారించటమే కాకుండా ఉద్యోగులు ప్రమాధాల బారిన పడకుండా చేసి ప్రమాద రహిత సంస్థగా చేయవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమం లో భాగముగా కొత్తగూడెం రీజియన్ కు డైరక్టర్(ఈఅండ్ ఎం) డి.సత్యనారాయణ రావు , రామగుండం రీజియన్ కు డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, బెల్లంపల్లి రీజియన్ కు డైరక్టర్(పిఅండ్ పి) కే.వెంకటేశ్వర్లు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ కొత్తగూడెం రీజియన్ అవగాహనా కార్యక్రమములో కార్యక్రమములో సింగరేణి డైరక్టర్(ఈఅండ్ ఎం) డి.సత్యనారాయణ రావు తో పాటు డిఎంఎస్(మెకానికల్) సౌత్ సెంట్రల్ జోన్– హైదరాబాద్



ఎం.ఆరుమురుగమ్, డిడిఎంఎస్(మైనింగ్) సౌత్ సెంట్రల్ జోన్– హైదరాబాద్ కమలేశ్ కుమార్ వర్మ, డిడిఎంఎస్(ఎలెక్ట్రికల్) సౌత్ సెంట్రల్ జోన్– హైదరాబాద్ నాగుల్ మీరా, జిఎం (సేఫ్టీ) సిహెచ్.శ్రీనివాస్ ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) మణుగూరు బ్రాంచ్ సెక్రటరీ వై.రామ్ గోపాల్, జిఎం(సేఫ్టీ) కేజిఎం రీజియన్ కృష్ణ గోపాల్ తివారీ, జిఎం(సెంట్రల్ వర్క్ షాప్) ఎన్.దామోదర్ రావు, ఏరియా ఇంజనీర్లు, ఏరియా సేఫ్టీ అధికారులు, గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘాల బ్రాంచ్ సెక్రటరీలు, వైస్ ప్రెసిడెంట్లు, నాయకులు, కొత్తగూడెం రీజియన్ లోని అన్ని గనుల మరియు డిపార్ట్ మెంట్ ల వర్క్ మెన్ ఇన్ స్పెక్టర్ లు, కార్పొరేట్ సేఫ్టీ డిపార్ట్ మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలను కాపాడేందుకు కలిసి శ్రమిద్దాం..

**జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**




భద్రాద్రి కొత్తగూడెం ,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ) జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో గురువారం జిల్లాస్థాయి రోడ్డు భద్రత కమిటీ సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ముందుగా రోడ్డు భద్రతకు సంబంధించి, తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో మోటారు వాహనాలు వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో రహదారి ప్రమాదాలు నానాటికి అధికమవుతున్నాయన్నారు. వాహనాలు కండిషన్ గా లేకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, ట్రాఫిక్ సిగ్నల్ పాటించకపోవడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రమాదాల భారిన పడిన వారి కుటుంబ సభ్యులు అనాధలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య తగ్గించడానికి పోలీసులు, ఆర్అండ్బీ, వైద్యశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేసి, జైలు శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, వాటి నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. వీటిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పోలీసు శాఖను ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాల నివారణకు రబ్బరు వేగ నియంత్రికలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని రవాణాశాఖను ఆదేశించారు. రహదారుల కూడళ్లు, ధాబాలు, రెస్టారెంట్లలో సీసీ కెమెరాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అన్ని శాఖలు కలిసి సమన్వయంతో శ్రమిద్దామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలోట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ భద్రాచలం చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈ ఈ లు కొత్తగూడెం, భద్రాచలం వెంకటేశ్వర్లు, లాల్ సింగ్, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ఇల్లందు శ్రీకాంత్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్టీవో వెంకటరమణ,ఎం వి ఐ వెంకట పుల్లయ్య, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, డి ఎం హెచ్ ఓ భాస్కర్ నాయక్ , నేషనల్ హైవే డి ఈ శైలజ, మెడికల్ డిపార్ట్ మెంట్ వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక శ్రేయస్సు సీఐటీయూ లక్ష్యం

**సుగుణ ఫుడ్స్ డ్రైవర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు,సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె మల్లికార్జున్.**

శివంపేట్,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): శివ్వంపేట మండలం లోని శభాష్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సుగుణ ఫుడ్స్ పరిశ్రమలో గుర్తింపు ఎన్నికల సందర్భంగా గేట్ మీటింగ్ లో యూనియన్ అధ్యక్షులు జె మల్లికార్జున్ మాట్లాడుతూ కార్మికులు శ్రేయస్సు సీఐటీయూ లక్ష్యం అన్ని చారిత్రాత్మక వేతన ఒప్పందం చేసి, పర్మినెంట్ చేసిన చరిత్ర సిఐటియుకి ఉందని ఆయన అన్నారు. రేపు జరిగే గుర్తింపు ఎన్నికల్లో భారీ మెజారిటీతో కార్మిక వర్గం గెలిపించాలని , కార్మిక వర్గాన్ని కోరారు. రాబోయే కాలంలో మెరుగైన వేతన ఒప్పందంతోపాటు, కార్మిక శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు.మెదక్ జిల్లాలో పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికులచేత పరిశ్రమ యజమాన్యాలు 10 నుంచి 12 గంటలు పని చేయిస్తున్నారని .వలస కార్మికులకు వలస కార్మికుల చట్టాన్ని అమలు చేయకుండా శ్రమ దోపిడీ పరిశ్రమ యజమాన్యాలు చేస్తున్నాయి.సీఐటీయూ పోరాటాలు చేసిన చోట కనీస వేతనాలు పరిశ్రమల యజమాన్యాలు అమలు చేస్తున్నాయని అలాగే రాబోయే కాలంలో పరిశ్రమలలో






కనీస వేతనాలు అమలు చేయని చోట అమలు చేసే విధంగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు. పరిశ్రమలలో లేబర్ అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. వెంటనే కనీస వేతనాలు అమలు చేయని పరిశ్రమలపై చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. గత 10 సంవత్సరాలుగా 71 షెడ్యూల్ పరిశ్రమలలో కనీస వేతనాలజీవోలను సవరించలేదన్నారు.గతంలో కనీస వేతనాల సలహా మండలి సభ్యులు గా ఉన్నప్పుడు అనేక సార్లు కనీస వేతనాలు సవరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్ళాను అన్ని ఆయన అన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ ల గా చేసి కార్మికుల హక్కులను హరిస్తుందని ఆయన అన్నారు.గత ప్రభుత్వం మాదిరిగానే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం కార్మికుల పట్ల మొండివైఖరిని చూపుతోందన్నారు. రాబోయే కాలంలో సిఐటియు ఆధ్వర్యంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గంతో పాటు, కేంద్ర కార్మిక సంఘాలను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఉమ్మడి జిల్లాకు ఒకరే లేబర్ అధికారి ఉండడంతో పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల పట్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని వెంటనే మెదక్ సిద్దిపేట జిల్లాలకు జిల్లా లేబర్ అధికారి ని నియమించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ. మల్లేష్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి, పరిశ్రమ ప్రధాన కార్యదర్శి యాదగిరి,మల్లగౌడ్, భాస్కర్, కుమార్, శేఖర్, నాగరాజు, ఇంద్రేష్ రవీందర్ , రాజశేఖర్ ఇండస్ మెడికేర్ పరిశ్రమ నాయకులు తిరుపతి సుగుణ హేచరీ జనరల్ సెక్రెటరీ సాయిలు,రాజు,షబ్బీర్, దితరులు పాల్గొన్నారు

# భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటు.. మస్క్ నిర్ణయం అన్యాయమే : డొనాల్డ్ ట్రంప్


న్యూస్ డెస్క్,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): అమెరికాకు చెందిన ప్రముఖ ఎలక్ట్రికల్ వాహనాల తయారీ కంపెనీ టెస్లా భారత్ మార్కెట్‌లోకి ప్రవేశించేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇటీవలే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ .. టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తో సమావేశమైన రోజుల వ్యవధిలోనే టెస్లా సంస్థ భారత్‌లో ఉద్యోగ నియామకాలు చేపట్టింది. దేశ రాజధాని ఢిల్లీ, ఆర్థిక రాజధాని ముంబై నగరాల్లో రెండు షోరూమ్‌లు ఏర్పాటు చేసేందుకు కూడా ప్రయత్నాలు మొదలు పెట్టింది. ఈ నేపథ్యంలో భారత్‌లోకి టెస్లా ప్రవేశించడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఈ మేరకు మస్క్ నిర్ణయాన్ని ఆయన వ్యతిరేకిస్తూ.. ఇది అన్యాయమే అంటూ వ్యాఖ్యానించారు. కాగా, ఎలాన్ మస్క్‌తో కలిసి ట్రంప్ ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఈ ప్రపంచంలోని ప్రతీ దేశం తమను వాడుకోవాలని ప్రయత్నిస్తోందని వ్యాఖ్యానించారు. సుంకాలతో లబ్ధి పొందాలని చూస్తున్నారని తెలిపారు. ఇప్పుడు మస్క్ భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి రెడీ అవుతున్నారని.. ఆయన వరకు అది మంచి విషయమే కావొచ్చన్నారు. కానీ, అమెరికా పరంగా చూస్తే మస్క్ నిర్ణయం చాలా అన్యాయమే అవుతుందని వ్యాఖ్యానించారు. మస్క్ ముందే ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం.



ఇక ఇదే ఇంటర్వ్యూలో గత వారం ప్రధాని మోదీతో భేటీ విషయాన్ని ట్రంప్ ప్రస్తావించారు. ఈ మీటింగ్‌లో విద్యుత్ కార్లపై అధిక పన్నుల విషయాన్ని మోదీ తన వద్ద ప్రస్తావించినట్లు ట్రంప్ చెప్పారు. ట్యాక్సుల సమస్యను పరిష్కరించుకోవడంతో పాటు వీలైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఇరు దేశాలు కలిసి పని చేసేలా నిర్ణయించినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు.

# ఈ కారణాల వల్లే
# చిన్నవయసులోనే గుండె సమస్యలు

హెల్త్ న్యూస్,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): నేటి కాలంలో గుండెజబ్బులు పెరిగాయి. ఈ సమస్యలంటే చాలా మందికి భయం. గుండె కండరాలకు రక్తప్రసరణ అకస్మాత్తుగా అంతరాయం ఏర్పడినప్పుడు గుండెపోటు వస్తుంది. ధమనుల్లో కొవ్వు పేరుకుపోయినా రక్తప్రసరణ తగ్గుతుంది. మొదట్లోనే టెస్టు చేయడం వల్ల ఇలాంటి సమస్యల్ని గుర్తించొచ్చు. రివర్స్ చేయొచ్చు. అయితే, దీనిని పట్టించుకోకపోవడం వల్ల ఒక్కసారిగా గుండెపోటు వచ్చి ప్రాణాలకే ముప్పు ఏర్పడొచ్చు.



**45 ఏళ్లలోపు..**

అయితే, కొన్ని అధ్యయనాల ప్రకారం భారతదేశంలో 50 శాతం గుండెపోటు 45 ఏళ్ళలోపు వారికే వస్తాయని చెబుతున్నాయి. 40 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్నవారిలో ప్రతి ఐదుగురిలో ఒకరికి గుండెపోటు వస్తుందని, ప్రతి సంవత్సరం 2 శాతం పెరుగుతుందని US రీసెర్చ్ చెబుతోంది. దీని గురించి మరిన్ని వివరాలు డా.భరత్ విజయ్ పురోహిత్, సీనియర్ కన్సల్టెంట్, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ & క్యాథ్ ల్యాబ్ డైరెక్టర్, యశోద హాస్పిటల్స్, హైదరాబాద్ మరిన్ని వివరాలు చెబుతున్నారు.

**కారణాలు..**

ఇదివరకటి రోజుల్లో అయితే వయసు ఎక్కువగా ఉన్నవారికే గుండె సమస్యలు వచ్చేవి. అయితే, ఇప్పుడు వయసుతో పనిలేకుండా ఈ సమస్య వస్తోంది. మారుతున్న లైఫ్‌స్టైల్ ఛేంజెస్, ఆహారపు అలవాట్లు గుండెపోటుకి ప్రధాన కారణాలు. చిన్న వయసులోనే గుండెపోటు రావడానికి ధూమపానం, ఊబకాయం, ఒత్తిడి వంటి కారణాల వల్ల గుండెకి ప్రమాదం ఉంది.

**అధికబరువు..**

గుండె సమస్యలకి అధిక బరువు కూడా ఒక కరాణం. ఇది గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. సరిలేని లైఫ్‌స్టైల్, జంక్, ప్రాసెస్డ్ , స్వీట్స్, షుగర్ డ్రింక్స్ తీసుకోవడం వంటి అన్ హెల్దీ అలవాట్ల కారణంగా ఊబకాయం పెరుగుతుంది. దీని వల్ల బెల్లీ ఫ్యాట్ పరుగుతుంది. ఇది రక్తప్రసరణలో అడ్డంకులు ఏర్పడి గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

**ఒత్తిడి..**

నేటి యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలో మానసిక ఒత్తిడి కూడా ఒకటి. ఒత్తిడి కారణంగా రక్తపోటు, ఊబకాయం వంటి ఇతర సమస్యలు కూడా పెరుగుతాయి. దీని వల్ల అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పెరుగుతాయి. నిద్ర లేకపోవడం వల్ల చిన్నవయసులోనే గుండె పోటు వచ్చే ప్రమాదం ఉంది. వీటితో పాటు మధుమేహం, ఇతర సమస్యలు కూడా వస్తాయి.

**ధూమపానం..**

పొగత్రాగడం ఆరోగ్యానికి, గుండెకి అస్సలు మంచిది కాదు. దీంతో రక్తనాళాలు అనారోగ్యానికి గురవుతాయి. దీని వల్ల కొవ్వు పేరుకుని, అనేక సమస్యల్ని అభివృద్ధి చేస్తుంది. ఈ కారణాలతో రక్తనాళాల్లో అడ్డంకులు ఏర్పడతాయి. పొగత్రాగడం అంటే సిగరెట్లే కాదు.. ఈ సిగరెట్లు, పొగాకు ఇలా ఏవైనా కూడా ఆరోగ్యానికి అంత మంచిది కాదు. వీటి వల్ల గుండె సమస్యలు వచ్చే అవకాశం 34 శాతం ఎక్కువగా. గంజాయి, కొకైన్ వంటి పదార్థాలు కూడా గుండె సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలంటే..**

ధూమపానం, మాదకద్రవ్యాల తీసుకోవడం వల్ల కలిగే భయంకరమైన సమస్యల గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం. దీంతో పాటు హెల్దీ లైఫ్‌స్టైల్ పాటించడం, యోగా, ధ్యానం, మ్యూజిక్ వినడం, ఫ్రెండ్స్, ఫ్యామిలీతో టైమ్ స్పెండ్ చేయడం వంటి మంచి అలవాట్ల కారణంగా సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. అదే విధంగా, బ్లడ్ షుగర్, లిపిడ్ ప్రొఫైల్, బ్లడ్ ప్రెజర్, థైరాయిడ్ మొదలైన సమస్యల గురించి తెలుసుకోవడానికి రెగ్యులర్ హెల్త్ చెకప్స్ చేయించాలి. దీని వల్ల ముందుగానే

# కిడ్నీ సమస్యలను గుర్తించడం ఎలా? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి?

హెల్త్ న్యూస్,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): భారత్‌లో ప్రతి ఏడుగురిలో ఒకరు మూత్రపిండాల వ్యాధితో ఇబ్బంది పడుతున్నారు. గత రెండు దశాబ్దాలలో మూత్ర పిండాల సంబంధిత రోగులు రెట్టింపు అయ్యారు.


దేశంలో కిడ్నీ మార్పిడి అవసరమైన వారు రెండు లక్షలు ఉండగా, ప్రతి సంవత్సరం కేవలం 12 వేల మూత్ర పిండ మార్పిడులు అవుతున్నాయి. ఈ లెక్కలన్నీ మూత్ర పిండాల ఆరోగ్య సమస్య తీవ్రతను తెలియజేస్తాయి. అయితే ఈ కిడ్నీ వ్యాధి సమస్య తగ్గించడం కోసం, వ్యాధికి గల కారణాలు, తీవ్రత తగ్గించడానికి అవసరమైన అవగాహన గురించి ఇప్పుడు చూద్దాం.

కిడ్నీ సమస్యలకు ముఖ్య కారణం అదుపులో లేని మధుమేహం. అది కాక, అధిక రక్తపోటు, కొన్ని సార్లు బీ.పీ తగ్గిపోవడం వల్ల, ఎన్నో ఇతర ఇన్ఫెక్షన్లు ( డెంగూ, మలేరియా, హెచ్ఐవీ, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు), మూత్ర పిండాల రాళ్లు, కొన్ని రకాల మందుల (నొప్పి తగ్గడానికి వాడే మాత్రలు, స్టెరాయిడ్ మాత్రలు, కొన్ని యాంటీబయాటిక్స్) వల్ల ఈ సమస్యలు వస్తాయి.

ముఖ్యంగా, మోతాదు తెలియని వాళ్లు ఇచ్చే పసరు మందులు, చెట్ల మందుల వల్ల, కొన్ని సార్లు జన్యు పరమైన సమస్యల కారణంగా, లూపస్ (లూజు) వంటి కొన్ని స్వయం ప్రతిరక్షక వ్యాధులు (మహిళల్లో అధికంగా) మూత్ర పిండాలు పాడవడానికి కారణం అవ్వవచ్చును.

**కిడ్నీ సమస్యల లక్షణాలు ఏంటి?**

లక్షణాలు అనేవి మొదట వ్యాధికి కారణాన్ని బట్టి ఉండవచ్చును. దీర్ఘ కాలిక జబ్బుల వల్ల మూత్ర పిండాలు పాడై ఉంటే, ముందుగా మొహం వాపు, తరవాత కాళ్లు, శరీరం అంతా వాపు రావొచ్చు. మూత్రం సరిగ్గా రాకపోవడం, నడిస్తే ఆయాసం రావడం, పడుకుంటే ఆయాసం రావడం సాధారణంగా ఉంటాయి.



ఒకవేళ మూత్ర పిండాలు దెబ్బ తినడానికి రాళ్లు కారణం అయితే, నడుములో నొప్పి, అక్కడి నుంచి గజ్జల్లోకి రావడం, చలి జ్వరం, మూత్రంలో మంట వంటి లక్షణాలతో ప్రారంభం అవ్వచ్చు.

ఇతర ఏవైనా ఇన్ఫెక్షన్ల వల్ల మూత్ర పిండాలు పాడై ఉంటే వాటికి సంబంధించిన వ్యాధి లక్షణాలు లేక నొప్పి మాత్రలు, స్టెరాయిడ్ వంటి మందులు అధికంగా వాడటం వల్ల జరిగి ఉంటే, రోగికి వాపులు ఏమీ లేకుండా, మూత్రం మామూలుగానే వస్తూ, ఏకంగా ఆయాసంతో రోగి వైద్యులను సంప్రదించే అవకాశం ఉంది.

**పర్యవసానాలు ఎలా ఉంటాయి?**

ఒంట్లో రక్త కణాలు తయారవ్వడానికి అవసరమైన ఒక ముఖ్యమైన హార్మోన్ (ఎరిత్రోపోయిటిన్) మూత్ర పిండాలలో ఉత్పత్తి అవుతుంది. అందుకే మూత్ర పిండాలు పాడైన వారికి హిమోగ్లోబిన్ తగ్గిపోతుంది. దానితో రక్తహీనత, అందువల్ల ఆయాసం, నీరసం, అలసట వంటి లక్షణాలు కలగవచ్చు.

అలాగే మన శరీరంలోని కండరాలు, ఎముకలు బలంగా ఉండటానికి ఎంతో అవసరమైన విటమిన్ డి మొదలగునవి మూత్రపిండాలలో ఉత్పత్తి అవుతాయి. అందుకే విటమిన్ డి తగ్గిపోవడం వల్ల కలిగే నీరసం, ఒళ్లు నొప్పులు అలసట వంటివి మూత్ర పిండాల వ్యాధిగ్రస్తుల్లో సర్వ సాధారణం.

మూత్రపిండాలు మన రక్తపోటును నియంత్రించే ముఖ్యమైన అవయవాలు. కాబట్టి, మూత్రపిండాల సమస్య ఉన్న వాళ్లకు రక్తపోటు అదుపులో ఉండకపోయే ప్రమాదం ఉంది. అధిక శాతం వారు అనేక రకాల మందులు వాడవలసిన అవసరం ఉంటుంది. అయినా అప్పుడప్పుడు బీపీ హెచ్చు తగ్గులతో ఇబ్బంది పడే అవకాశం ఉంది.

మూత్రం తగ్గి, ఒంట్లో అధిక నీరు చేరి పోవడం వల్ల, గుండె పైన ఒత్తిడి పెరిగి, అది సరిగ్గా పని చేయలేకపోవడం, దానితో గుండె వాపు, ఆయాసం, ఊపిరితిత్తులలో నీరు చేరడం, దానితో ఊపిరి అందక, అపస్మారక స్థితిలోకి వెళ్లే ప్రమాదం కూడా ఉంది.

రక్త ప్రసరణ బాగా అవ్వడానికైనా, రక్తం గడ్డ కట్టడానికైనా మూత్ర పిండాలు సరిగ్గా పని చేయడం ముఖ్యం. అందుకే వీరిలో గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాతం సమస్యలు తలెత్తే అవకాశం ఎక్కువ.

**గుర్తించడం ఎలా ?**

మూత్ర పిండాల సమస్యను తొలి దశలో గుర్తిస్తే చికిత్స సులువవుతుంది.

కేవలం రెండు చిన్న, అతి తక్కువ ఖర్చుతో చేసే పరీక్షలతో గుర్తించవచ్చు (సీరం క్రియాటినిన్, యూరిన్ ప్రొటీన్/అల్బుమిన్ ఎక్రెషన్).

మూత్రంలో ఏదైనా ఇన్ఫెక్షన్ ఉంటే, మూత్ర పరీక్షలో తెలిసే అవకాశం ఉంది.

దీర్ఘ కాలిక జబ్బులు అదుపులో ఉన్నాయా లేదా అని తెలియడానికి, సంబంధిత షుగర్ పరీక్షలు, కొవ్వు పరీక్షలు చేయవలసి ఉంటుంది.

కడుపు స్కాన్ చేయడం వల్ల, మూత్ర పిండాలు కుంచించుకు పోయి ఉన్నాయా అని, లేదా వాటిలోని రాళ్లను, వాపును, ఏదైనా ఇన్ఫెక్షన్ ఉంటే దాన్ని గుర్తించే అవకాశం ఉంది.

రక్తం ఉత్పత్తి సరిపడా అవుతుందా లేదా అని తెలిపే రక్త పరీక్ష, గుండె పని తీరును గుర్తించే గుండె స్కానింగ్, మొదలగు పరీక్షలు అవసరాన్ని బట్టి చేయించవలసి ఉంటుంది.

**కిడ్నీలను కాపాడుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు**

-ఆహారంలో ఉప్పు తక్కువ తీసుకోవాలి.

-అధికంగా మాంసం తీసుకోకూడదు.

-ప్రతి రోజు కనీసం ముప్పై నిమిషాలు వ్యాయామం చేయాలి

-ఆహారంలో సగభాగం పీచు పదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

-ధూమపానం మానేయాలి.

-నొప్పి గోళీలు, అనవసరంగా స్టెరాయిడ్స్ వాడకూడదు.

-రక్త పోటు, మధుమేహం ఉన్న వారు తరుచూ పరీక్ష చేసుకుంటూ, సరైన వైద్యుల నుంచి మందులు వాడాలి.

**కిడ్నీ సమస్యలను గుర్తించడం ఎలా? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి?**

రక్త హీనత, నీరసం, ఒళ్లు నొప్పులు, వంటి సమస్యలు ఉంటే వెంటనే వైద్యుల సలహా మీద పరీక్షలు చేయించుకోవాలి.

అయితే, మూత్ర పిండాల సమస్య వల్ల, ఆరోగ్య పరమైన ఇబ్బందులే కాక, ఆర్థిక పరంగానూ ఇబ్బంది పెట్టేదే. కిడ్నీ సమస్యలను గుర్తించడం ఆలస్యమైతే చికిత్స చాలా ఖర్చుతో కూడుకుంటుంది.

ఒకసారి డయాలిసిస్‌కి దాదాపు 2 వేల రూపాయలు. వారానికి మూడు సార్లు, ప్రతిసారి నాలుగు గంటలు, అదీ జీవితాంతం చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియకు డబ్బుతో పాటు, రోగితో మరొకరు కూడా తమ సమయాన్ని కేటాయించవలసి ఉంటుంది.

ఒక సారి డయాలిసిస్ కి 150 లీటర్ల నీళ్లు ఖర్చవుతాయి. అందుకే ఇలాంటి ఒక సమస్య తీవ్రతను తగ్గించడం, ముందస్తుగా గుర్తించే అవగాహన పెంచడం, తగిన చికిత్స అందించడం చాలా అవసరం.

ముఖ్యంగా దీర్ఘ కాలిక జబ్బులతో బాధ పడుతున్న వారు, వైద్యుల సలహా మేరకు మందులు వాడుతూ వాటిని అదుపులో పెట్టుకోవడం చాలా ముఖ్యం .

# క్రీడలు



# బంగ్లాదేశ్‌పై భారత్ ఘన విజయం..
# సెంచరీతో అదరగొట్టిన శుభ్‌మన్ గిల్

స్పోర్ట్స్ న్యూస్,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): చాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా అదరగొట్టింది. దుబాయి వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. బౌలింగ్, బ్యాటింగ్‌లో రాణించడంతో మినీ ప్రపంచకప్‌లో టీమిండియా గెలుపొందింది. 229 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, రోహిత్ శర్మ శుభారంభం అందించారు. తొలి వికెట్‌కు ఇద్దరు 69 పరుగులు జోడించారు. వన్డేల్లో 11వేల పరుగులు చేసిన రోహిత్.. వరుస ఫోర్లతో బంగ్లా బౌలర్లపై విరుచుకుపడ్డాడు. వరుస ఫోర్లతో స్కోర్ బోర్డును పరుగులెత్తించిన రోహిత్ శర్మ భారీ షాట్‌కు యత్నించి పెవిలియన్‌కు



చేరాడు. 36 బంతుల్లో ఏడు ఫోర్ల సహాయం 41 పరుగులు చేసిన రోహిత్.. తక్సిన్ బౌలింగ్‌లో రషిద్‌కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన విరాట్ కోహ్లీ.. 38 బంతుల్లో 22 పరుగులు చేసిన విరాట్ రషిద్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు. అనంతరం శ్రేయాస్ అయ్యర్ (15), అక్షర్ పటేల్ తక్కువ స్కోర్‌కే అవుట్ అయినా.. వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ కేఎల్ రాహుల్‌తో కలిసి శుభ్‌మన్ గిల్ టీమిండియాను విజయం వైపు నడిపించారు. గిల్ 128 బంతుల్లో తొమ్మిది ఫోర్లు, రెండు భారీ సిక్సర్ల సహాయంతో 101 పరుగులు చేయగా.. కేఎల్ రాహుల్ 47 బంతుల్లో ఒక ఫోర్, రెండు సిక్సర్లతో నాటౌట్‌గా నిలిచారు. బంగ్లా బౌలర్లలో రషిద్‌కు రెండు, తక్సిన్ అహ్మద్, రెహమాన్‌కు చెరో వికెట్ దక్కింది. దుబాయి వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ బ్యాటింగ్ ఎంచుకుంది. బంగ్లా జట్టును టీమిండియా బౌలర్లు ముప్పుతిప్పలు పెట్టారు. దాంతో ఓ సమయంలో బంగ్లా 35 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. జాకిర్, హృదోయ్ భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో బంగ్లాదేశ్ ఆమాత్రం స్కోర్ సాధించగలిగింది. బంగ్లాదేశ్ 49.4 ఓవర్లలో 228 పరుగులు చేసింది. 118 బంతుల్లో ఆరు ఫోర్లు, రెండు సిక్సర్ల



సహాయంతో హృదోయ్ సెంచరీ చేసి.. ఆ తర్వాత పెవిలియన్‌కు చేరాడు. హృదోయ్‌తో పాటు జకీర్ 68 పరుగులతో రాణించాడు. ఈ ఇద్దరు మినహా మరెవరూ రాణించలేకపోయారు. నలుగురు బ్యాట్స్‌మెన్ ఖాతా తెరువకుండానే పెవిలియన్‌కు చేరారు. మరో ముగ్గురు బ్యాటర్లు రెండంకెల స్కోరును చేయలేకపోయారు. తంజిద్ హసన్ 25 పరుగులు, రిషద్ హుస్సేన్ 18 పరుగులు మాత్రమే చేశారు. చాలాకాలం తర్వాత మళ్లీ జాతీయ జట్టులోకి చేరిన మహ్మద్ షమీ ఆకట్టుకున్నాడు. ఐదు వికెట్లు పడగొట్టి బంగ్లాదేశ్ వెన్నువిరిచాడు. వన్డేల్లో షమీ 200 వికెట్ల క్లబ్‌లో చేరాడు. హర్షిత్ రాణా మూడు వికెట్లు, స్పిన్నర్ అక్షర్ పటేల్‌కు రెండు వికెట్లు దక్కాయి.

## ఇండియాతో మ్యాచ్‌కు..
## పాక్ ఓపెనర్ ఫకర్ జమాన్ దూరం




స్పోర్ట్స్‌న్యూస్,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): పాకిస్థాన్ ఓపెనింగ్ బ్యాటర్ ఫకర్ జమాన్ .. చాంపియన్స్ ట్రోఫీలో ఆదివారం భారత్‌తో జరగనున్న వన్డే మ్యాచ్‌కు దూరం అయ్యాడు. బుధవారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో.. ఫకర్ జమాన్ గాయపడ్డ విషయం తెలిసిందే. బౌండరీ లైన్ వద్ద బంతిని ఆపబోయిన అతను.. కిందపడి గాయపడ్డాడు. అయితే ఫిబ్రవరి 19వ తేదీన భారత్‌తో జరిగే కీలకమైన మ్యాచ్‌కు అతను దూరం అయ్యాడు. భారత్ తన మ్యాచులన్నీ దుబాయ్‌లో ఆడుతున్న విషయం తెలిసిందే. కరాచీ నుంచి ఇవాళ పాకిస్థాన్ జట్టు దుబాయ్‌కు బయలుదేరి వెళ్లింది. ఆ బృందంలో గాయపడ్డ ఫకర్ జమాన్ లేడు. దీంతో రెగ్యులర్ ఓపెనర్‌ను పాక్ జట్టు కోల్పోయింది.

కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫకర్ జమాన్.. ఓపెనింగ్ బ్యాటింగ్ చేయలేకపోయాడు. అతని స్థానంలో సౌద్ షకీల్ ఓపెనర్‌గా వచ్చాడు. నెంబర్ ఫోర్ స్థానంలో బ్యాటింగ్ చేసిన ఫకర్ జమాన్.. 41 బంతుల్లో 24 రన్స్ చేసి ఔటయ్యాడు. బ్యాటింగ్ చేస్తున్న సమయంలో అతను తీవ్ర ఇబ్బంది పడ్డాడు. కివీస్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు 60 రన్స్ తేడాతో ఓడింది. ఫకర్ జమాన్ గురించి అంతర్జాతీయ క్రికెట్ మండలి త్వరలో ప్రకటన చేయనున్నట్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటించింది.

చాంపియన్స్ ట్రోఫీ కోసం ఫకర్ జమాన్.. మళ్లీ ఓపెనర్‌గా ఎంపికయ్యాడు. అతను చివరిసారి 2023 వరల్డ్‌కప్‌లో ఓపెనర్‌గా ఆడాడు. తరుచూ ఫకర్ జమాన్ మోకాలి నొప్పులతో బాధపడుతున్నాడు. జమాన్ స్థానంలో ఓపెనర్‌గా ఇమామ్ ఉల్ హక్‌ను తీసుకునే ఛాన్సు ఉంది. పాకిస్థాన్ జట్టులో దూకుడు బ్యాటర్‌గా ఫకర్ జమాన్‌కు గుర్తింపు ఉన్నది. ఇండియాతో మ్యాచ్‌కు అతను దూరం కావడంతో.. పాక్ బ్యాటింగ్ ఆర్డర్‌కు మళ్లీ కొత్త సమస్యలు వచ్చినట్లు అయ్యింది.

## దీప్తి జివాంజికి స్వర్ణం




స్పోర్ట్స్ న్యూస్,20 ఫిబ్రవరి (క్రాంతిన్యూస్ ): జాతీయ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణకు స్వర్ణ పతకం లభించింది. చెన్నైలో జరుగుతున్న ఈ టోర్నీలో తెలంగాణ అమ్మాయి, అంతర్జాతీయ పారాథ్లెట్ జివాంజి దీప్తి 400 మీటర్ల విభాగంలో విజేతగా నిలిచింది. దీప్తి అందరికంటే వేగంగా, అందరికంటే ముందుగా 57.82 సెకన్లలో గమ్యానికి చేరి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది.

హర్యానాకు చెందిన పూజా 1:08.21 సెకెన్లలో గమ్యాన్ని చేరుకుని రజతం సొంతం చేసుకోగా.. హర్యానాకే చెందిన భువి అగర్వాల్ కాంస్యం దక్కించుకుంది. ఇటీవల 'అర్జున అవార్డు' పొందిన దీప్తి గచ్చిబౌలి స్టేడియంలో భారత స్పోర్ట్స్ అథారిటీ (సాయ్) కోచ్ నాగపురి రమేశ్ వద్ద శిక్షణ తీసుకుంటోంది.

మూడు పతకాలు

తెలంగాణ రాష్ట్ర యూత్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో రంగారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన కొర్ర అఖిల, నేనావత్ విజయలక్ష్మి... హైదరాబాద్ అథ్లెట్ ఇస్లావత్ నితిన్ నాయక్ మెరిశారు. ఉస్మానియా యూనివర్సిటీ మైదానంలో బుధవారం జరిగిన ఈ మీట్‌లో నితిన్ 400 మీటర్ల విభాగంలో స్వర్ణ పతకం సాధించాడు.

అఖిల జావెలిన్ త్రోలో పసిడి పతకం, డిస్కస్ త్రోలో రజత పతకం... విజయలక్ష్మి 400 మీటర్ల విభాగంలో స్వర్ణం, జావెలిన్ త్రోలో రజత పతకం గెలిచారు. ఈ ముగ్గురు హయత్‌నగర్‌లోని అకాడమీ ఆఫ్ స్పోర్ట్స్‌లో కోచ్ నేనావత్ వినోద్ కుమార్ వద్ద శిక్షణ తీసుకుంటున్నారు.

